# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 206, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -21 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## యూకేలో వెటర్నరీ డాక్టర్ ఆత్మహత్య.. కారణం తెలిస్తే హృదయం ద్రవించిపోతుంది..!



- పెంపుడు జంతువుల విషయంలో సంపన్నుల పీనాసితనంతో డాక్టర్ కు విరక్తి
- వైద్యానికి ఖర్చు చేయడం ఇష్టంలేక 'యూథనేషియా' కోసం అభ్యర్థిస్తున్నారని వెల్లడి
- తన చేతులతో చాలా జంతువులను చంపేశానని ఆవేదన

## మళ్లీ భారత్, చైనా డైరెక్ట్ విమానాలు ? కైలాష్ సరోవర్ యాత్ర కూడా..!



న్యూఢిల్లీ : భారత్, చైనాల మధ్య దాదాపు మూడేళ్లుగా సాగిన సరిహద్దు ప్రతిష్టంభన వీడిన నేపథ్యంలో ఇరు దేశాలూ మరికొన్ని సానుకూల అడుగులు వేస్తున్నాయి. ముఖ్యంగా ఇరు దేశాల మధ్య కరోనా సమయంలో సరిహద్దు వివాదం రాకముందు ఉన్న పరిస్థితుల్ని తిరిగి పునరుద్ధరించేందుకు మిగతా..2లో

## జీవో 29పై విచారణ వాయిదా.. ఏం జరగబోతుంది




హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 29 పై విచారణను హైకోర్టు నవంబర్ 26 కు వాయిదా వేసింది. తెలంగాణలో ఇప్పటికే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు ముగిశాయి.. పరీక్షలు ముగిసిన సరే జీవో 29 రద్దు కోరుతూ ఇంకా అభ్యర్థులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. అయితే, తాజాగా బుధవారం హైకోర్టులో మిగతా..2లో

## బెల్టు షాపు పెడితే.. బెల్టు తీస్తా: చంద్రాబాబు మాస్ వార్నింగ్



- ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానన్న చంద్రబాబు
- వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని విమర్శ
- రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని వ్యాఖ్య

## కాంగ్రెస్ కీలక నిర్ణయం.. !!



2లో

న్యూఢిల్లీ : జార్ఖండ్‌లో రెండో విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జోరుగా కొన సాగుతోంది. మొత్తం 38 నియోజకవర్గాల్లో పలువురు ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకుంటోన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి నిల్చున్నారు.

**ప్రజాస్వామ్య దేశంలో అతిపెద్ద పండగ..!!**

అటు మహారాష్ట్రలో 288 నియోజక వర్గాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకుంటోన్నారు. జార?ండ్‌తో పోల్చుకుంటే మహారాష్ట్రలో తొలి రెండు గంటల్లో పోలింగ్ మందకొడిగా సాగడం గమనార్హం. మధ్యాహ్నం 3 గంటల సమయానికి జార?ండ్‌లో 61.47 శాతం మేర పోలింగ్ రిజిస్టర్ అయింది. మహారాష్ట్రలో ఈ సంఖ్య 45.53 శాతమే. ఈ రెండింటితో పాటు దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో ఉప ఎన్నికల పోలింగ్ కూడా ముమ్మరంగా సాగుతోంది. మహ రాష్ట్రలోని నాందెడ్ మిగతా..2లో

## డబ్బుల్లేవు.. కానీ ఆలోచనలున్నాయి..

# నా జీవిత ఆశయం అదే

- సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు
- 413 రోజుల రికార్డ్ టైమ్‌లో డయాఫ్రమ్ వాల్ నిర్మాణం చేపడితే దాన్ని కాపాడుకోవడం తెలీ
- పోలవరం ప్రాజెక్టు 2021లోనే ప్రాజెక్ట్ పూర్తయ్యేదని చెప్పారు సీఎం చంద్రబాబు
- ఎట్టి పరిస్థితుల్లో 2027కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని మాటిచ్చారు చంద్రబాబు
- నదుల అనుసంధానం పూర్తి చేయాలనేది నా జీవిత ఆశయం

2లో




అమరావతి : గతంలో వైఎస్ఆర్ అసాధ్య మన్న పోలవరం ప్రాజెక్టును సుసాధ్యం చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు.. కేంద్ర ప్రభుత్వ సహకారం ఉన్నప్పటికీ, జాప్యం కా కూడదన్న ఉద్దేశంతోనే పోలవరం నిర్మాణ బాధ్యతలు తీసుకున్నామని చెప్పారు.

## ఎమ్మెల్యేలను గెలిపించుకోలేని జగన్.. ప్రతిపక్ష హోదా అడగడం సిగ్గుచేటు: షర్మిల



- అసెంబ్లీకి వెళ్లని జగన్ కు ఎమ్మెల్యే పదవి ఎందుకని ప్రశ్నించిన షర్మిల
- కడప్ స్టీల్ ప్లాంట్ కు జగన్, అవినాశ్ ఏం చేశారని ప్రశ్న
- స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమయిందని వ్యాఖ్య

## కేసీఆర్ అనే మొక్కను ఇక తెలంగాణ గడ్డపై మొలవనివ్వను..

# సీఎం రేవంత్ రెడ్డి శపథం..!



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ విజయోత్సవ సభలో సంచలన కామెంట్స్ చేశారు. కేసిఆర్ నిన్ను తొక్కుకుంటూ.. ఒక్కొక్క మెట్టు ఎక్కుకుంటూ వచ్చి నీకు కుర్చీ లాక్కున్నా.. నువ్వు ఫామ్ హౌజ్ లో

- మాట ఇస్తే తల తెగిపడినా మడమ తిప్పని నైజం కాంగ్రెస్ ది
- అసెంబ్లీలో చర్చ పెడదాం డేట్ నువ్వు చెప్పినా సరే - నన్ను చెప్పమన్నా సరే
- తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా విజయోత్సవ శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీ
- అభివృద్ధిని అడ్డుకుని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే, జైలులో పెట్టి ఊచలు లెక్క పెట్టిస్తా


మిగతా..2లో

## చంద్రబాబు ఎఫెక్ట్..! ఇక రోడెక్కితే బాదుడే?



2లో

- కూటమి అధికారంలోకి రావడానికి వైసీపీ ఓటమికి పాడైన రోడ్లు కూడా కీలక పాత్ర పోషించాయి
- దాంతో గుంతలు పూడ్చడానికి అన్నట్లుగా 850 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది
- కార్లు బస్సులు కార్లు వంటి వాహనాలే పరిమితం చేద్దామని చంద్రబాబు



## రేవంత్ స్పెషల్ ఫోకస్ - కీలక ప్రకటన..!!

హైదరాబాద్ : ముఖ్యమంత్రిగా రేవంత్ బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తవుతోంది. ఏడాది కాంగ్రెస్ పాలన వేళ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదే సమ యంలో ముఖ్యమంత్రి రేవంత్ వరుస జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. జిల్లాల్లో పలు వరాలు ప్రకటి స్తున్నారు. కొత్తగా అభివృద్ధి పనులకు సీఎం శంకు స్థాపనలు నిర్వహిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పైన ప్రత్యే కంగా ఫోకస్ చేసిన రేవంత్ తాజాగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

రేవంత్ ఫోకస్

ముఖ్యమంత్రి రేవంత్ వేములవాడ రాజన్న ఆలయం సందర్శించారు. ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్‌కు ఆల య అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆపై శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆపై ముఖ్యమంత్రి కోడె మొక్కులు చెల్లించు కున్నారు. ఇక..రూ. 76 కోట్లతో చేపట్టే మిగతా..2లో

## 11 నెలల కాలంలో 42 మంది విద్యార్థులు మృతి.. రేవంత్ సర్కార్‌పై మండిపడ్డ హరీశ్‌రావు



- కేతెపల్లి మండల పరిధిలోని బీసీ గురుకులంలో ఓ విద్యార్థి పాముకాటుకు గురయ్యాడు
- ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు
- పురుగులన్నం తినలేక విద్యార్థులు ఆకలితో అలమటించినా పట్టించుకోడు

## చంద్రబాబులో ఎప్పటికీ మార్పురాదు

# : వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు

- చంద్రబాబు అబద్ధాల మీద అబద్ధాలు చెబుతున్నారని మండిపాటు
- అప్పుల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- మేం చేసిన పనులు చంద్రబాబు తన ఖాతాలో వేసు కుంటున్నాడని ఆరోపణ

2లో



అమరావతి : చంద్రబాబు అబద్ధాల మీద అబద్ధాలు చెబు తున్నారని... ఆయనలో ఎప్పటికీ మార్పు రాదని మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ విమర్శించారు.

## మణికర్ణిక యువజన సంఘ రెండవ వార్షికోస్తవం



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జనం రిపోర్టర్, నవంబర్ 20: మణికర్ణిక యువజన సంఘ రెండవ వార్షికోత్సవం మరియు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా ఉన్న స్థానిక బీసీ హాస్టల్లోని గత మూడు నెలలుగా అమ్మాయిలకు ఆత్మరక్షణ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈరోజు వారు నేర్చుకున్న దానిని మహిళా శక్తి రూపంలో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సీఐ %ఎతీఎ% శ్రీనివాస్ ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని చెబుతూ మరియు ఆడపిల్లలకి చట్టాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. వారికి ఎలాంటి సమస్య వచ్చినా సరే ఆయనకి తెలియజేయమని తను వెంటనే స్పందిస్తానని పిల్లలకి భరోసా ఇవ్వడం జరిగింది. వాళ్లు నేర్చుకున్న ఆత్మరక్షణ శిక్షణ ఏదైతే ఉందో దాన్ని వాళ్ళు వారికి సమస్య వచ్చినప్పుడు సమయస్ఫూర్తితో కచ్చితంగా ప్రదర్శించి తమను తాము రక్షించుకోవాలని ఆయన అన్నారు. మణికర్ణిక యువజన సంఘ అధ్యక్షురాలు గున్నా బత్తుల అనూష మాట్లాడుతూ ప్రతి అమ్మాయిని ఝాన్సీ లక్ష్మీబాయిలా తయారు చేయడమే తమ ధ్యేయమని ఝాన్సీ రాణి చెల్లెళ్ళం – కామాంధుల పాలిట కాళికలం అనే నినాదంతో పనిచేస్తుందని ఇందులో భాగంగానే జగ్గంపేటలో కొన్ని చోట్ల ఈ ఆత్మ రక్షణ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని మరియు రానున్న రోజుల్లో జగ్గంపేట నియోజకవర్గం లో ప్రతి అమ్మాయికి ఈ ఆత్మ రక్షణ శిక్షణను నేర్పించడానికి కార్యాచరణ చేపట్టనున్నట్టు ఆమె చెప్పారు. అమ్మాయిలకి సమస్య వచ్చినప్పుడు ఎవరో వస్తారు కాపాడుతారు అని ఎదురు చూడకుండా వారంతట వారే గుండె ధైర్యం తోటి సమస్యను ఎదుర్కొని తమను తాము రక్షించుకునే విధంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని.. ప్రతి అమ్మాయి ఝాన్సీ లక్ష్మీబాయి ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె కోరారు. మణికర్ణిక యువజన సంఘం రెండో వార్షికోత్సవ సందర్భంగా హాస్టల్లోని 80 విద్యార్థులకు సానిటరీ పాడ్స్ మరియు ఖర్జూరం అందించడం జరిగింది.మానసికంగా వారు శారీరకంగా అమ్మాయిలు దృఢంగా ఉండాలని వాళ్లకి చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రాఘవమ్మ, కరాటే మాస్టర్ దేవి కృష్ణ ,సంఘ సభ్యులు వీరబాబు,శ్రీను,చిన్ని, స్వామి, మణికంఠ, రాజేష్ పాల్గొన్నారు

## దేవస్థానం కమిటీ చైర్మన్ గా కోలిపాక శంకర్ నియామకం



కరీంనగర్, జనం రిపోర్టర్,నవంబర్ 20: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ హనుమాన్ దేవస్థానం కమిటీ చైర్మన్ గా కోలిపాక శంకర్ ను నియామకం చేస్తూ ఎండోమెంట్ బోర్డు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు....డైరెక్టర్లుగా పురోహితుడు అవధానులు భాస్కర్ శర్మ, ప్రతాప నాగరాజు, గాలీబు రాజేందర్,బల్లు పున్నం చందర్,భూసారపు శంకర్,ఎర్ర మధులత, లను నియామకం చేశారు.సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ పార్టీ లో ఉండి, మాజీ ఎంపీ సింగాపురం రాజేశ్వర్ రావు కు శిష్యునిగా ఉండి,పార్టీ కష్టకాలంలో పార్టీ నీ వీడి పోకుండా పట్టుకుని ఉన్న కార్యకర్తలకు ఇప్పుడు తగిన గుర్తింపు లభిస్తుందని శంకర్ నియామకం పట్ల నిరూపితం అయిందని పలువురు కార్యకర్తలు అభిప్రాయ పడ్డారు.ఈ కమిటీ శాశ్వత కమిటీ గా నియామకం చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. శంకర్ నియామకానికి సహకరించిన ప్రణవ్ బాబు కు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

## తోటమ్మ తల్లి ఆదాయం 1.8లక్షలు



పొన్నూరు నవంబర్ 20. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో వేంచేసి ఉన్న తోటమ్మ తల్లి అమ్మవారి దేవస్థానంలో బుధవారం నాలుగు నెలల కాల పరిమితికి హుండీ లెక్కింపు జరిగింది.బాపట్ల దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎస్ కుమార్ బాబు ఆధ్వర్యంలో లెక్కింపు జరగగా రూ1.8 లక్షల ఆదాయం వచ్చినట్లు ఇన్స్పెక్టర్ కుమార్ బాబు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నాగమల్లేశ్వరరావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ వెంకటేశ్వరరావు అర్చక స్వాములు పాల్గొన్నారు.

## 57వ జాతీయ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా



నార్పల **/నవంబర్ 20(జనం రిపోర్టర్):** శాఖ గ్రంథాలయం నందు వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన వకృత్వ మరియు పరుగు పోటీలను నిర్వహించి గ్రంథాలయ ప్రధాన అధికారిణి జీవన బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాషా , శ్రీవేణి తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీఎం కుర్చీ కోసం చిల్లరగా మాట్లాడి ఉద్యమాన్ని అవమానపరచిన సీఎం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

డా జాడి రామరాజు నేత




హన్మకొండ **/నవంబర్ 20(జనం రిపోర్టర్):** హన్మకొండ జిల్లా కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకార్లను 1500 వందల మంది భలితీసుకున్నా సోనియా గాంధీ కాళ్ళు కాడిగి నెత్తిన పోసుకోవాలని సీఎం కుర్చీ కోసం చిల్లరగా మాట్లాడి తెలంగాణ ప్రజలను ఉద్యమ కార్లను హన్మకొండ లో జరిగిన సభ లో అవమాన పరచి మాట్లాడిన సీఎం రైపాల్ రెడ్డి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు అదేవిదంగా 1969 ఉద్యోగ నియామకలలో పాల్వంచ ధర్మల్ ప్లాంట్లో ఆంధ్రవాళ్లకు ఉద్యగానియామక పత్రాలు ఇచ్చి తెలంగాణ నిరుద్యోగులను కించపర్చి ప్రశ్నించే నిరుద్యోగులను 369 మందిని కాల్చి చంపింది కాంగ్రెస్ప్రభుత్వం కదా. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేసి పోరాడుతున్నా సమయం 2009లో కేంద్ర హోం శాఖ మంత్రి గా చిదంబరం సోనియా జన్మదిన సందర్భంగా తెలంగాణ ఇస్తున్నామని ప్రకటన చేసి ఆంధ్రవాళ్లకు తాలోగ్గి వెనకాకు తీసుకుంటే 1500వందల మంది తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసి సాధించిన తెలంగాణ ఉద్యమ కార్ల తెలంగాణ మేధావుల ఉద్యోగ నిరుద్యోగుల కాళ్ళు కడిగి నెత్తిన పోసుకున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన పాపలు ఊరికే పోవని అన్నారు తెలంగాణ రావడానికి బీజేపీ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పొంచించి రైపాల్ రెడ్డి లాంటి నాయకుల మెడలు వంచి తెలంగాణ బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టించి ఆమోదం పొందేవరకు పార్లమెంట్ లో తెలంగాణ ప్రజాపక్షన పోరాటం చేసింది బీజేపీ ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతి సుస్మాశ్వారాజ్ అన్నారు అదేవిదంగా తెలంగాణ ప్రజలను నాటి నుండి నేటి వరకు అవమాన పరుస్తున్నా కాంగ్రెస్ పార్టీ కు పంచాయతీ ఎన్నికల్లో తాగిన బుద్ది చెప్పాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు.

## హసన్ పర్తి తాహసిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులదే హవా



హసన్ పర్తి మండలం నవంబర్18 జనం రిపోర్టర్: హనుమకొండ కరీంనగర్ ప్రధాన రహదారిలోని హసన్పర్తి తాహసిల్దార్ కార్యాలయంలో ఏ చిన్న పని కావాలన్నా ప్రైవేట్ వ్యక్తులదే హవ కొనసాగుతుంది. ఆ ప్రైవేట్ వ్యక్తులు తమ గ్రామాల్లోని ఏ సమస్య వచ్చినా తామే వ్యవహరిస్తామని మామూలు ఇస్తేనే పని అవుతుందని వారిని బుట్టలో దింపుతున్నారు.దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఆ ప్రైవేట్ వ్యక్తులనే ఆశ్రయిస్తున్నారు. దీంతో హసన్పర్తి తాహసిల్దార్ కార్యాలయంలో ఆ వ్యక్తులదే హవా కొనసాగుతుంది. వీఆర్ఏలను పర్మినెంట్ చేయడంతో పాటు వారిని ఇతర ప్రభుత్వ కార్యాలయలకు అలర్ట్ చేశారు.అయినా వారి కుమారులు పాత పరిచయంతో తాహసిల్దార్ కార్యాలయాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, కుర్చీలలో కూర్చొని పైరవీల దందా కొనసాగిస్తున్నారు.కాబట్టి తాహసిల్దార్ స్పందించి ప్రైవేట్ వ్యక్తుల హవా కొనసాగకుండా తగు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. లేనట్లయితే తక్షణమే ఆ ప్రైవేట్ వ్యక్తుల వారి పేర్లతో సహా హనుమకొండ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.దీంతోపాటు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ట్విట్టర్,పాక్స్ ద్వారా సమాచారాన్ని అందిస్తామని తెలిపారు

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



రెపల్లె **/నవంబర్ 20(జనం రిపోర్టర్):** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులా సమస్యలు పరిష్కారిం చాలని... మున్సిపల్ కమిషనర్, చైర్మన్ లకు రాయబారాలు కార్యక్రమంలో భాగంగా రేపల్లెలో వినతిపత్రాలు బుధవారం అంధచేయటం జరిగింది ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో రాయబారాల కార్యక్రమంలో రేపల్లె మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు కి,మున్సిపల్ చైర్మన్ కట్ట.మంగ వినతిపత్రం అందచేయటం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్ విభాగాలైన వాటర్ సప్లై స్ట్రీట్ లైటింగ్ టౌన్ ప్లానింగ్,ఫిట్టర్, మెకానిక్, డ్రైవర్,టర్న్ కాక్,ఫంచరింగ్ వెల్డర్,పెయింటర్,గార్డినర్,కంప్యూటర్ ఆపరేటర్,వెటర్నరీ,సెక్యూరిటీ గార్డ్స్, వాచ్ మెన్స్ తదితర విభాగాలకు చెందిన సుమారు 13వేలమంది కార్మికులు 20 నుండి 25 ఏళ్లుగా ప్రజలకు ప్రభుత్వం తరపున సేవలు అందిస్తున్నారు.వీరికి 2018సంవత్సరం వరకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు సమానంగా జీతాలుచెల్లించారు.కానీ ప్రస్తుతం పారిశుద్ధ్య కార్మికుల కంటే తక్కువ వేతనాలు చెల్లించటం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కావున జీవో ఎంఎస్ నెంబర్ 36,తేది. 1/3/2024 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు చెల్లించాలి.కాంట్రాక్టు వర్కర్స్ రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ యాక్టు-1970, ప్రకారం శాశ్వత స్వభావం కలిగి ప్రమాదకరమైన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య,ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.ప్రమాదకరమైన పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ చెల్లించాలి, పనిచేసేందుకు అవసరమైన పనిముట్లు, కిట్లు,సకాలంలో అందించాలి.వాహనాల మరమ్మత్తుల భారాన్ని కార్మికులపై నెట్టివేసే ధోరణి మారాలి.డిపార్ట్మెంట్ ద్వారా వాహనాల మరమ్మతులు చేయించాలి.చట్టబద్ధమైన వారాంతపు, క్యాజువల్,జాతీయసెలవులు అమలు చేయాలి,పారిశుద్ధ్య కార్మికులకు ఇస్తున్న విధంగా 2జతల యూనిఫామ్,మరియు టిచ్చింగ్ చార్జి, చెప్పులు,సబ్బులు నూనెలు,టవల్స్ ప్రతిఏటా ఇవ్వాలి, ఇంజనీరింగ్ కార్మికులకు అదనపు పనులు కేటాయించినప్పుడు తప్పనిసరిగా టీఏ,డీఏలు చెల్లించాలి.గత సమ్మెకాల ఒప్పందాలలో భాగమైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ పది సంవత్సరాలు సర్వీస్ గల వారి 75 వేల రూపాయలు, 10సంవత్సరాల కంటే అదనంగా సర్వీస్ ఉన్నవారికి ఏడాదికి 2000 రూపాయలు అదనంగా ఇవ్వడం,ప్రమాద మృతులకు 5 లక్షల నుండి 7లక్షల రూపాయలకు ఎక్స్ గ్రేషియోపెంపు,దహన సంస్కారాలకు ఆర్థికసహాయం 15వేల నుండి 20వేల రూపాయలకు పెంపుకు సంబంధించిన జీవోలను వెంటనే జారీచేయాలి,17 రోజుల సమ్మెకాలంజీతం చెల్లించాలిని అన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు డి. ప్రభాకరరావు,కార్యదర్శి ఎన్.రవిబాబు,శివ, రవి,రాఘవేంద్రరావు,రమేష్,శ్రీనివాస్ యువరాజ్ తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధితులకు సీపీఐ వితరణ



ఎటపాక **/నవంబర్ 20(జనం రిపోర్టర్):** అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎట్టపాక మండలం,కిష్టవరం పంచాయితీలో నీ గొందిరాజుపేట గ్రామంలోఇటీవల జరిగిన అగ్ని ప్రమాదం గురై సర్వం కోల్పోయిన కుటుంబానికి సిపిఐ పార్టీ వితరణ అందించారు. జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ మాట్లాడుతూ ఎటపాక మండలం లో గతంలో కూడ అగ్ని ప్రమాదాల బాధితులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందలేదని, పక్కా గృహాలు మంజూరు చెయలేదని అన్నారు. మా ఎటపాక మండలం పోలవరం పరిహారం విషయం లో గాని, ఇలాంటి అగ్ని ప్రమాదం జరినగిపుడు ఆర్థిక సహాయం చెల్లించే విషయం లో పూర్తి నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని, ఇది సరికాదన్నారు. అగ్ని ప్రమాదంలో 2లక్షలు వరకు నష్టపోయిన కారం రవి కుటుంబాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని, పక్కా ఇల్లు మంజురు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ కంటే రాజు, వార్డుమెంబెర్ బొర్రా రాజేశ్వరి, వల్లభనేని సత్యనారాయణ, గడ్డం వెంకటేష్ కారం పెంటయ్య, ముసునూరి వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు

## హసన్ పర్తి లో ఘనంగాజాతీయ సహకార వారోత్సవాలు



హసన్ పర్తి మండలం **/నవంబర్ 20(జనం రిపోర్టర్):** హసన్ పర్తి మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి జాతీయ సహకార సంఘం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మల్లా రెడ్డి మాట్లాడుతూ పి ఏసి ఎస్ ఆద్వర్యం లో రైతుల కు సకాలంలో పంట రుణాలు అందిస్తామని, రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉంచుతామని ,ధాన్యం కొనుగోలు లోఎలాంటి ఇబ్బంది కలగకుండా శుస్తమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డిఏ నేదునూరి కుమారస్వామి సీఈవో శ్రీనివాసరెడ్డి సిబ్బంది జైపాల్ రైతులు పాల్గొన్నారు

## ఉద్యమ నేతపై నీచపు మాటలు సిగ్గు చేటు



హసన్ పర్తి మండలం **/నవంబర్ 20(జనం రిపోర్టర్):** మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాజీ మంత్రి దయాకర్ రావు రామ్ నగర్ లోని ఇంటి వద్ద బుధవారం రోజున నిర్వహించిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ. స్వరాష్ట్ర కాంక్షలు నెరవేర్చిన ఉద్యమ నేతపై నీచపు మాటలు సిగ్గుచేటు అహంకారంతో కూడిన ముఖ్యమంత్రికి గుణపాఠం ఓరుగల్లు నుంచి మొదలవుతుంది. ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాలు కాళోజీ నారాయణరావుని పట్టించుకున్న పాపాన పోలేదు ముఖ్యమంత్రు లు ముగ్గురు మారిన 300 గజాల స్థలం ఇవ్వలేరు కాళోజీ గొడవ అంతా కాంగ్రెస్కు వ్యతిరేకంగానే సాగింది కాంగ్రెస్ నేత వెంగళరావు పై కాళోజీ పోటీ చేయడం జరిగింది ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా గలమెత్తడం జరిగింది కెసిఆర్ ను మొలకెత్తనివ్వనంటున్నావ్. ఉమ్మడి రాష్ట్రంలో నీ గురువు చంద్రబాబు నాయుడు, సమైక్యవాది వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ ను ఏం పీకలేకపోయారు నీ తరం కాదు కేసీఆర్ మొలక కాదు మహా వృక్షం కాళోజీ కళా క్షేత్రాన్ని ప్రారంభించి.దాని ప్రారంభం, దానికోసం చేసిన కృషిని చెబుతావు అనుకున్నాం.నీ అనుచరులు చెప్పనట్టు ఉన్నది ముమ్మాటికి కాళోజీ కళాక్షేత్రం ఏర్పాటు కృషి బీఆర్ఎస్, కేసీఆర్దే ఎందుకంటే 2002లో కాళోజీ మరణానంతరం ఆ సమయంలో చంద్రబాబు నాయుడు, తర్వాత వైయస్సార్, తర్వాత మారిన ముఖ్యమంత్రులు 2014 వరకు కాళోజీ కి గౌరవం ఇచ్చిందే లేదు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి వందరోజుల పాలన పూర్తయి వరంగల్ కు వచ్చిన సందర్భంగా కెసిఆర్ కాలేజీ కళాక్షేత్రానికి మూడున్నర ఎకరాల స్థలం ఇచ్చి కోట్ల రూపాయల నిధులను కేటాయించి కాళోజీ కళాక్షేత్రం నిర్మాణానికి పూనుకున్నారు. కవులను కళాకారులను సాంస్కృతిక సారథులను, కాళోజీ కుటుంబ సభ్యులను కేసీఆర్ గౌరవించారు కాళోజీ చెప్పినట్లు ప్రాంతం వాడు దోపిడీ చేస్తే ప్రాంతంలోనే పాతరేస్తా ప్రాంతేతరుడు దోపిడీ చేస్తే పొలిమేరల వరకు తరిమి కొడతాం.ఈ కొటేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కరెక్ట్ గా సరిపోతుంది ఉద్యమకారులపై నువ్వు నీ అనుచరులు పిస్టోళ్లు, రైఫిళ్లు పట్టుకొని తిరిగిన ఘటనలను తెలంగాణ సమాజం మర్చిపోలేదు తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీని పాతరేస్తుంది చిల్లర మాటలు ప్రతీకార రాజకీయాలు వద్దు, డైవర్షన్ పాలిటిక్స్ మాని, గ్యారంటీలు 420 హామీలు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయండి నాడు ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ అన్నావు. నేడు ఏడాది పాలన సందర్భంగా వరంగల్ కి వచ్చిన నువ్వు రైతులకు రైతు కూలీలకు,రైతు కార్మికులకు, కౌలు రైతులకు ఏదో చేస్తావని ఎదురు చూశారు మహిళలు వితంతువులు, వృద్ధులు విద్యార్థినులు ఏవో వరాలు ప్రకటిస్తామని ఎదురు చూశారు సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు పురుగన్నాలు తింటున్నారు ప్రజా సంక్షేమం పై దృష్టి పెట్టండి వందమంది రేవంత్ రెడ్డిలో వచ్చిన ప్రజల్లో కొలువైన కేసీఆర్ రూపాన్ని తొలగించలేరు తెలంగాణ ప్రజలకు కేసిఆర్ కు మధ్య ఉన్నది పేగు బంధం 6 గ్యారంటీలు 42 హామీలు అమలు చేసేందుకు కృషి చేయండి రేవంత్ రెడ్డి ఆయన అనుచరులు చిల్లర మల్లర మాటలు బంద్ చేయాలే... 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేసేందుకు కృషి చేయాలి... లేకుంటే ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేంగే

## డిసెంబర్ 16న విజ్ఞాన్స్‌లో ఇంటర్నేషనల్ వర్క్‌షాప్



పొన్నూరు నవంబర్ 20. జనవరి రిపోర్టర్: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో డిసెంబర్ 16 నుంచి 23 వరకు ఇంటర్నేషనల్ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వర్క్‌షాప్‌కు సంబంధించిన బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ వర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ మేథమేటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఈసీఈల సంయుక్త ఆధ్వర్యంలో " ఇన్నోవేషన్స్ ఇన్ మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్ అండ్ మోడెలింగ్ (ఐఎంఎల్ఏఐడీఎస్ఎం%-%24)" అనే అంశంపై హైబ్రిడ్ మోడ్‌లో ఇంటర్నేషనల్ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ నాటింగ్‌హమ్ డాక్టర్ వాసిర్ రహమాన్, యూఎస్ఏలోని యూనివర్సిటీ ఆఫ్ సౌత్‌ఫ్లోరిడా ప్రొఫెసర్ భువనేష్ యున్వేల్కర్, కొరియాలోని క్యుంగ్‌పోక్ నేషనల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రామ్మోహన్ మలిపెద్ది, లెబనాన్‌లోని లెబనీస్ అమెరికన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జుల్కర్‌నేన్ సబీర్, ఎన్ఐటీ దుర్గాపూర్ ప్రొఫెసర్ సమర్జిత్ కర్, ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ సీఎస్ శాస్త్రి, ఆర్కిటిక్ యూనివర్సిటీ ఆఫ్ నార్వే డాక్టర్ ఆరిఫ్ అహ్మద్ షేక్, ఐఐటీ ఖరగ్‌పూర్ డాక్టర్ దేబశ్రీ గుహ ఆధ్య, ఎన్ఐటీ సిల్చార్ డాక్టర్ రాజేష్ సాహ, ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్ నీలాద్రి ఛటర్జీ విచ్చేస్తున్నారని వెల్లడించారు. బ్రౌచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

### వ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో

## పేదలకు భోజనం పంపిణీ



పొదిలి **/నవంబర్ 20(జనం రిపోర్టర్):** నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి తరపున మిగిలిన భోజనం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ మంజునాథ కల్యాణ మండపంలో పావులూరి వారి పెళ్లి సందడి అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో మిగిలిన భోజనాన్ని శ్రీ మంజునాథ కళ్యాణ మండపం నిర్వాహకులు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి సభ్యులకు కాల్ చేసి అందడం జరిగింది ఈ భోజనాన్ని పొదిలి కాలేజ్ రోడ్డులోని శ్రీపతి నగర్ లో వందమందికి నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి సహాయకులు రాధ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి నాయకులు పాల్గొన్నారు

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



### (విద్యార్థులకు బహుమతలు ప్రధానం)

నార్పల **/నవంబర్ 20(జనం రిపోర్టర్):** మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గత వారం రోజులుగా జరిగిన గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం రోజు ముగిశాయి. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ అధికారిని జీవన బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాష, శ్రీ వేణి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు



గుడిబండ **/నవంబర్ 20(జనం రిపోర్టర్):** గుడిబండ మండలంలోని కల్లురొప్ప గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకుడు తిప్పేస్వామి కుమార్తె వాలంటరీ జయలక్ష్మి, మరియు అదే గ్రామానికి చెందిన నాగరాజు కుమార్తె,రేఖ కర్ణాటక ప్రాంతం పావగడ ఎస్.ఎస్.కె కళ్యాణమండపంలో అలాగే మడకశిర చంద్రమౌళ్వర కళ్యాణమండపంలో వివాహ వేడుకల్లో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన,వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ మరియు మందలపల్లి,సర్పంచ్ అశ్వత్,కాంట్రాక్టర్ బూదిపల్లి నాగభూషణ్,శశిభూషణ్,మైనారిటీ,నాయకుడు,షబ్బీర్,మాజీ డీలర్లు నాగరాజు,తిమేగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని,విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగఉండాలి

### ఇంట్లో కుటుంబ సభ్యులకు సెల్ ఫోన్ వల్ల జరిగే మోసలాను తెలియజేయాలి

### కనిగిరి సిఐ ఖాజావలి, ఎస్ఐ శ్రీరామ్




(కనిగిరి నవంబర్ 20 జనంరిపోర్టర్ ): సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని కనిగిరి సిఐ షేక్ ఖాజావలి, ఎస్ఐ టి శ్రీరామ్ అన్నారు. స్థానిక ఆల్ఫా డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులతో వారు బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో రోజు రోజుకు సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయని తెలిపారు. ఈనేరాలను అరికట్టాలంటే యువత ముందుకు రావాలన్నారు. యువత ప్రస్తుతం సెల్ ఫోన్ మోజులో పడటం వలన సైబర్ నేరాగాళ్ళచేసితిలో మోసపోతున్నారని వారు తెలిపారు.విద్యార్థిని, విద్యార్థులు సైబర్ నేరాలపై కలిగిఉండటమే కాకుండ తమ తోటివారికీ మరియు స్నేహితులకు, కుటుంబ సభ్యులకు అవగాహనకలిపించాలని వారు కోరారు.అలాగే మత్తు పదార్థాలకు దూరంగాఉండి చదువుపై దృష్టి సారించలన్నారు.చదువుకుంటే ఉన్నతమైన భవిష్యత్ ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎ ఓ



(కాకుమాను నవంబర్ 20 జనం రిపోర్టర్): మండల పరిధిలోని కోతివానిపాలెం బోడిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి బుధవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. కిరణ్మయి వరి పంట పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడటం జరిగినది. ఇప్పుడు ఉన్న వాతావరణ పరిస్థితులకు అగ్గి తెగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉన్నదని రైతులకు తెలియజేశారు. ఈ అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజోల్ లీటరు నీటికి రెండు గ్రాములు కలిపి ఒక ఎకరానికి 200 లీటర్ల ద్రావణంను పిచికారి చేసుకోవాలని రైతులకు తెలియజేశారు.అనంతరం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న సిబ్బంది అయిన టెక్నికల్ అసిస్టెంట్ మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లతో మాట్లాడుతూ ధాన్యం అమ్ముకోదలిచిన రైతులకు అందుబాటులో ఉంటూ సకాలంలో సేవలు అందించాలని తెలియజేశారు. కాకుమాను మండలంలోని వరి పండించే అన్ని గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఉన్నారని ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్ముకోదలిచిన రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి 17% లోపు తేమ ఉండేటట్లు చూసుకోవాలని తెలియజేశారు సాధారణ రకము క్వింటా 2300 రూపాయలు మరియు గ్రేడ్ ఏ రకం క్వింటా 2320 రూపాయలు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందని రైతులకు తెలియజేశారు ఒకవేళ రైతు గోనెసంచులు కానీ హమాలీలు కానీ మరియు రవాణా కానీ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం లెక్కల ప్రకారం వాటికి అయిన ఖర్చు నేరుగా రైతుల ఖాతాలోకి దాన్యం సొమ్ముతో సహా చెల్లించబడుతుంది అని రైతులకు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పరమాత్మ వి ఎ ఎ సౌమ్య మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

## 1వ తేదీ నుండి సమ్మెలోకి పంచాయతీ సిబ్బంది



నార్పల /నవంబర్ 20(జనం రిపోర్టర్): నార్పల మేజర్ పంచాయతీ సిబ్బంది డిసెంబర్ 1వ తేదీ నుండి సమ్మె బాట పట్టడానికి సిద్ధం అవుతున్నారు. అనేక సంవత్సరాల నుండి అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం సమ్మె తప్పడం లేదని వారు తెలిపారు. కాంట్రాక్టు సిబ్బంది జీతం మూడు నెలలుగా ఇవ్వలేదని వారు వాపోయారు. పారిశుధ్య సిబ్బందికి సబ్బులు, కొబ్బరినూనె, చెప్పులు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఈపీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని సమ్మె పాట పడుతున్నామని గంగాధర్, బాలాజీ, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, పుల్లయ్య, లక్ష్మీనరసమ్మ, లక్ష్మి, నాగలక్ష్మి, పెద్దిరాజు, వరలక్ష్మి, రాముడు, కవిత, పెద్దన్న, సత్యనారాయణ తెలిపారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు.



పొన్నూరు /నవంబర్ 20(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం జరిగింది. వారోత్సవాలకు ముగింపు కార్యక్రమంలో భాగంగా పాత పొన్నూరు ఎంపియుపి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగిన వారోత్సవాలలో పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం పి.నరేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయురాలు షేక్ హీరో ఫర్, జై నీలిమ, గ్రంథాలయ అధికారి కృష్ణమోహన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐఐటి మరియు వైద్యుల నియామకాలు చేపట్టండి

### సియం చంద్రబాబునాయుడును కోరిన ఎమ్మెల్యే ఉగ్ర



(కనిగిరి నవంబర్ 20 జనంరిపోర్టర్ ): కనిగిరి నియోజకవర్గంలో ట్రిపుల్ ఐఐటి నిర్మాణము మరియు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వవైద్యాశాలయందు వైద్యుల కొరత తీర్చాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కనిగిరి శ్యాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి బుధువారం కోరినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన బుధువారం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును కలిసి కనిగిరి నియోజకవర్గంలో చేపడుతున్న పలు అభివృద్ధిపనుల గురించి ఆయనకు వివరించారు.గత టిడిపి ప్రభుత్వం నియోజకవర్గంలో ట్రిపుల్ ఐఐటికి శంకుస్థాపన చెయ్యడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని నిర్వీర్యం చేసిందని ముఖ్యమంత్రికి ఉగ్రనరసింహారెడ్డి విన్నవించారు. అలాగే కనిగిరి ప్రభుత్వాస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన కంగారు మదర్ కేర్ (కేఎంసి ) విధానం గురుంచి సీఎం చంద్రబాబు వివరించి అందులో వైద్యులకొరత ఎక్కువుగా ఉందని తెలిపారు.వెంటనే వైద్యులకొరతను తీర్చాలని కోరారు.రాష్ట్రంలో తొలి రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కనిగిరిలో ఏర్పాటు చేస్తుండడం పట్ల సీఎం చంద్రబాబు నాయుడుకు ఉగ్ర నరసింహ రెడ్డి కృతజ్ఞతలుతెలిపారు.కనిగిరి నియోజకవర్గం సమస్యలపై ముఖ్యమంత్రి సాకులంగా స్పందించారని ఎమ్మెల్యే ఉగ్రనారసింహారెడ్డి తెలిపారు

## థాంక్యూ కమిషనర్ సార్..





పొన్నూరు నవంబర్ 20. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని డివిసి కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి వెంబడి చెత్త వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ కాలనీ ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమస్యను పరిష్కరించమని కాలనీ ప్రజలు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుకు వివిధ ప్రసారమాధ్యమాల ద్వారా తెలియపరిచారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ బుధవారం డివిసి ప్రధాన రహదారి వెంబడి ఉన్న చెత్త వ్యర్థాలను తొలగించి రహదారిని శుభ్రత చేయించారు. సమస్యను పరిష్కరించినందుకు డివిసి కాలనీ ప్రజలతో పాటు పట్టణ ప్రజలు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుకు థాంక్యూ కమిషనర్ సార్ అంటూ మీడియా ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

## అమెజాన్ కంపెని ఎంపికైన విద్యార్థిని



వేటపాలెం /నవంబర్ 20(జనం రిపోర్టర్): సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల విద్యార్థిని అమెజాన్ కంపెని ఇంటర్న్షిప్కు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు సంయుక్తముగా బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అమెజాన్ కంపెని వారు సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజినీర్ ఇంటర్న్ కొరకు నిర్వహించిన ఎంపికలలో, కళాశాలలో బి.టెక్ డెటాసైన్స్ విభాగము లో ఆఖరి సం? చదువుతున్న విద్యార్థిని గోపు సింధూజ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా? కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ పరీక్షకు అమెజాన్ కంపెనీ వారు ఎ.పి లోని అనేక కళాశాలల విద్యార్థులకు ఆన్లైన్లో ఇంటర్వ్యూలను నిర్వహించగా అందులో వరుసగా జరిగిన 3 రౌండ్ల పరీక్షలను నెగ్గి గోపు సింధూజ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజినీర్ ఇంటర్న్ గా ఎంపికైనట్లు, ఈ ఇంటర్న్షిప్ 6నెలలు ఉంటుందని, ఈ ఎంపికలలో ఎంపికైన విద్యార్థినికి నెలకు రు 1.10 లక్షల వేతనము మరియు ఇతర సౌకర్యాలు కలుగ జేస్తారని కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి నూతలపాటి పూర్ణచంద్ర రావు తెలిపారు. ఈ విద్యార్థిని జనవరి, 2025 లో బెంగుళూరులోని అమెజాన్ కంపెని కార్యలయములో చేరవలసి ఉంటుందని తెలిపారు . అమెజాన్ కంపెని వారు సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజినీర్ల క్యాంపస్ ఎంపికలలో ఎంపికైన విద్యార్థిని గోపు సింధూజకు డేటా సైన్స్ విభాగాధిపతి డాఎం కె.సుబ్బారావు, డా? సి. సుబ్బారావు, డైరక్టర్ (అక్రిడిటేషన్స్), వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణ పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ ని,మర్యాద పూర్వకంగా కలిసిన రామగుండం పోలీస్ కమీషనర్....



రామగుండం/నవంబర్ 20(జనం రిపోర్టర్): మంచిర్యాల జిల్లాలో పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం లో సమీక్షా సమావేశంకి వచ్చిన డి.ఎస్. చౌహాన్ ఐపిఎస్., అడిషనల్ డీజీపీ, పౌర సరఫరాల కమిషనర్, తెలంగాణ ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ ని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ , మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు లు మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు.

### రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్

## కొత్త కొండబాబుకి ఘన సన్మానం

### హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా ,జగ్గంపేట /నవంబర్ 20(జనం రిపోర్టర్): స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నీలాద్రి రావు పేట గ్రామ టిడిపి అధ్యక్షులు కురుకూరి వీర వెంకట చౌదరి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొత్తకొండ బాబును ఈరోజు నీలాద్రి రావు పేట కుటమి నేతలు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారని ఏ పదవి చేసినా ఆ పదవి కి వన్నె తెచ్చే కొండబాబుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రభుత్వం గుర్తించి ఈ గౌరవం ఇచ్చారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, క్లస్టర్ ఇన్చార్జ్ లు పైడిపాల సూరిబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, బుర్రి సత్తిబాబు, నీలాద్రి రావు పేట ఎంపీటీసీ సభ్యులు దారబల్ల శివ, నీలాద్రి రావు పేట టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా 3వ మహాసభల వాల్పోస్టర్ ఆవిష్కరణ....

### ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ పిలుపు...




రామగుండం/నవంబర్ 20(జనం రిపోర్టర్): బుధవారం సిపిఎం రామగుండం పార్టీ శాఖ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా మూడవ మహాసభల వాల్పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎన్ బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, రామగుండం పార్టీ శాఖ కార్యదర్శి తుంగపిండి మల్లేష్ లు మాట్లాడుతూ... నవంబర్ 23, 24 తేదీలలో ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో జరుగుతున్నాయి. మసభలలో భాగంగా నవంబర్ 23 నాడు ఎన్టిపిసి గేట్ నెంబర్ 2 నుండి అన్నపూర్ణ కాలనీ మీదుగా, మేడిపల్లి సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది. తదనంతరం బహిరంగ సభ జరుగుతుంది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎస్ వీరయ్య , కామ్రేడ్ పి జ్యోతి ముఖ్య అతిథులుగాను, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కే భూపాల్ అతిథిగా పాల్గొంటారు. కావున రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, ప్రజలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్ బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, తుంగపిండి మల్లేష్, మగ్గిడి ఎల్లయ్య మార్తపోషం, మామిడి సతీష్, వెంకటేష్, రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా అర్కతలలో ఎర్రమట్టి తరలింపు..!!

### పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు జిక్కిన టిప్పర్లు ఎర్రమట్టి తరలిస్తున్న టిప్పర్రు పట్టుకున్న పోలీసు అధికారులు...!!

### టిపర్లను సీజ్ చేసిన ఎస్సై అరుణ్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేటనవంబర్20 (జనం రిపోర్టర్): అక్రమంగా మట్టి తరిస్తే చరలు తప్పవని ఎస్ఐ అరుణ్ కుమార్ అన్నారు. బుధవారం నవపేట మండల పరిధిలోని అర్కతల గ్రామంలో అక్రమంగామట్టి తర్లీస్తున్న నాలుగు టిప్పర్ల టిప్పర్లను పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది మంగళవారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా మట్టి తరలిస్తున్న నాలుగుటిప్పర్ జెసిబిలను పట్టుకొని మైనింగ్ అధికారులకు అప్పజెప్పినట్లు ఎస్సై వివరించారు ఎలాంటి అనుమతి లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వివరించారు

## నన్ను చంపేసేలా ఉన్నారు కాపాడండి!

### కువైట్ నుంచి వీడియో విడుదల చేసిన కాకినాడ జిల్లా మహిళ



కాకినాడ జిల్లా ,జగ్గంపేట, జనం రిపోర్టర్ నవంబర్ 20: కాకినాడ జిల్లా గండేపల్లికి చెందిన మహిళ కువైట్ వెళ్లి అక్కడ పడుతున్న చిత్రహింసలపై రహస్యంగా వీడియో తీసి తన బంధువులకు పంపింది. ఈ ఘటన నియోజకవర్గంలో కలకలం రేపుతుంది.. నాకు సరిగా తిండిపెట్టడంలేదు, చంపేసేలా ఉన్నారు.నన్న కాపాడి, పిల్లల వద్దకు చేర్చాలంటూ' కన్నీటి పర్యంతమవుతోంది.గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామానికి చెందిన గారా కుమారికి జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన వెంకటేశ్ తో బాధితురాలు కుమారి కి 19 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. భర్త వెంకటేశ్ ఐదేళ్ల క్రితం మృతి చెందడంతో పిల్లలతో సహా యల్లమిల్లి లో నివాసం ఉంటుంది. భర్త మృతితో పిల్లల పోషణ, కుటుంబ భారం తనపై పడడంతో బతుకుతెరువు కోసం పలుచోట్ల పనిచేసింది. సంపాదన చాలకపోవడంతో కువైట్ వెళ్లాలని నిర్ణయించుకుంది.పిల్లలను తన తల్లికి అప్పగించి తనకు తెలిసిన వ్యక్తి ద్వారా పాలకొల్లుకు చెందిన ఎం.సుధాకర్ అనే ఏజెంట్ సహాయంతో కువైట్లోని జబ్రాలి హమ్మద్ నగరంలో ఒక ఇంట్లో పనికి వెళ్లింది. కువైట్ వెళ్లిన ఏడు నెలల కాలంలోనే తాను పలు సమస్యలు ఎదుర్కొంటూ, చిత్రహింసలకు గురవుతున్నాను నన్ను ఎలాగైన కాపాడండి అంటూ వీడియో ద్వారా బాధితురాలు వాపోతోంది.

## కోనంకి రమణయ్యను పరామర్శించిన దద్దాల నారాయణ యాదవ్



(కనిగిరి నవంబర్ 20 జనంరి పోర్టర్ ): కనిగిరి మండలం పునుగోడు పంచాయతీకి చెందిన కోనంకి రమణయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎడమ కాలు కోల్పోయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంతున్నారు.విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి,లక్కిరెడ్డి హనుమారెడ్డి, పొనుగోడు సర్పంచ్ తిమ్మయ్య, వెలిగండ్ల సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి, గొబ్బెల్ల శ్రీను,కొండారెడ్డి వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు

## ఘనంగా స్వయం పరిపాలన



కోట్ పల్లి /నవంబర్ 20(జనం రిపోర్టర్): కోట్ పల్లి కేజీబీవీ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన పురస్కరించుకుని. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు తమ తమ అనుభవాలను చెప్పుకుంటూ... ఒకరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యను బోధించడంలో ఉపాధ్యాయులు విద్యార్థులపై చూపే కృషి ఫలితం అంతా ఇంత కాదని గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు ఎంతో దూరం నుండి వచ్చి ఉత్తమ విద్యార్థులుగా తీర్చి తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఇంతే బోధన చేస్తే విద్యార్థులు ఉపాధ్యాయుల విద్య పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సరిగ్గా చదివా లేక పోతామని, ప్రతి విద్యార్థి పై ఉపాధ్యాయులు ఎంత కృషి చేస్తారో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులమైన మాకు తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ పల్లి కేజీబీవి ప్రిన్సిపల్ పల్లవి రెడ్డి. ఉపాధ్యాయులు ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థిని లు, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్గా బండ్లమూడి..



పొన్నూరు /నవంబర్ 20(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మన్నవ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బండ్లమూడి బాబురావుకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్గా తెలుగుదేశం అధిష్టానం నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బండ్లమూడి బాబురావు మీడియాతో మాట్లాడుతూ డైరెక్టర్ గా తన పేరును ప్రతిపాదించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు సహకరించిన కూటమి శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పలువురు పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు బండ్లమూడి బాబూరావును అభినందించారు.

## వ్యవసాయం లాభసాటిగా చేసేందుకు పొలంబడి




రేపల్లె /నవంబర్ 20(జనం రిపోర్టర్): మండల వ్యవసాయ అధికారి రమేష్ బాబు మాట్లాడుతు నగరం మండలములో తోటపల్లి గ్రామ పంచాయితీలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, వ్యవసాయ అనుబంధశాఖలతో కలిపి పొలం పిలుస్తుందిలి కార్యక్రమం బుధవారం నిర్వహించటం జరిగింది. ఇందులో బాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులతో మరియు రైతులతో కలిసి పొలాన్ని సందర్శించి ,పంటల సాగుపై చర్చించి రైతులకు వ్యవసాయశాఖ పథకాలపై అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడి,అధిక ఉత్పత్తి, ఎక్కువ నికర ఆదాయం దిశగా ప్రోత్సహించడం కొరకు ఈ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుంది అని రైతులకు తెలియజేశారు ఈ రబీ సాగులో అపరాల యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు వరి కోత సమయంలో అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు . ధాన్యం అమ్మదలచినపుడు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు ఈ రబీ సీజన్ లో రైతులు స్వంతగా పంటల కు నామ మాత్రపు భీమ చేసుకోవాలి అని పంటల భీమ పంటను బట్టి చెల్లించాల్సి ఉంటుంది కాబట్టి భీమ చెల్లించిన యెడల ఆ పంటకి సంబంధించిన భీమ వర్తిస్తుంది అని చేపటం జరిగింది అదేవిదంగా ఖరీఫ్ సీజన్లో పండిచిన వరి సాధారణ రకము క్వింటాల్ కి రూ.2300/- 75 కేజి బస్తా 1725/- మరియు గ్రేడ్ 'ఎ ' రకము క్వింటాల్ రూ. 2320/- 75 కేజి బస్తా రూ. 1740/- చొప్పున అమ్ముకోవచ్చు అని రైతులకు తెలియజేశారు , %వ%- పంట నమోదు చేసుకుని %వఎెఎషె% పూర్తి అయిన రైతులు తమ ధాన్యము విక్రయించుటకు సిద్ధమైన రైతుల వద్ద నుండి మాత్రమె ధాన్యం కొనుగోలు చేయబడును అని రైతులకు తెలియజేశారు రైతులకు ధాన్యం కొనుగోలు లో కానీ, పంటల భీమ గురించి సందేహం వున్న మీకు అందుబాటులో ఉన్న రైతు సేవ కేంద్రం లో సంప్రదించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె. నాగ శ్రీనివాసరావు, గ్రామ %వీాజుూ ఈ.ధన్యత ,ఆ గ్రామ సర్పంచ్ కొనకాల. వెంకటేశ్వరరావు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు ...

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

గురువారం - 21 - నవంబర్ - 2024

## వేటపాలెం ఇంచార్జి ఎంపిడిఓ గా శివ సుబ్రహ్మణ్యం



వేటపాలెం, నవంబర్ 20(జనం రిపోటర్): చీరాల ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం వేటపాలెం మండలానికి ఇన్చార్జి ఎంపిడిఓ గా బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఉన్న ఎంపీడీవో ఎం రాజేష్ బాబు అనారోగ్య కారణల వల్ల సెలవు మీద ఉండటంతో చీరాల నుంచి వచ్చి అదనపు బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, సర్వేలు, సచివాలయ సిబ్బందితో టైం టు టైం పని చేయిస్తానని తెలిపారు. సచివాలయం కు వచ్చే ప్రజలకు కావలసిన ప్రభుత్వ సేవలను సచివాలయ సిబ్బంది తో కలసి పారదర్శకంగా చేసేందుకు కృషి చేస్తానన్నారు. మండలం లోని ప్రజలందరికీ కావలసిన సర్వీస్ లను విధిగా పూర్తి చేయడానికి సన్నద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎం పి డి ఓ కార్యాలయ సిబ్బంది అయన ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో యూ డి సి మస్తాన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప స్వామి దశమ వార్షిక గ్రామోత్సవం

నందలూరు, నవంబర్ 20, జనం రిపోర్టర్: మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ ఎర్ర చెరువు కట్టపై వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి, నిర్మాణంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం నుండి సాయంత్రం 6 గంటలకు అయ్యప్ప స్వామి దశమ గ్రామోత్సవం ప్రారంభం అవుతుందని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ఉదయం 7 గంటలకు అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వామి గ్రామోత్సవం అయ్యప్ప స్వామి ఆలయం నుండి ప్రారంభమై ప్రధాన రహదారి వెంబడి కొనసాగి అరవపల్లి రైల్వే కాలనీలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వరకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు.

## జాతీయస్థాయి టెక్వాండో పోటీలకు జడ్పీ విద్యార్థి లాస్య ప్రియ



వేటపాలెం, నవంబర్ 20 (జనం రిపోటర్ ): మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి వై. లాస్య ప్రియ జాతీయస్థాయి టెక్వాండో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. ఫణి సత్యనారాయణ తెలిపారు. ఈ నెల 16, 17 తేదీలలో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో వై లాస్య ప్రియ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ నెల 28 నుండి డిసెంబర్ 2 వరకు హర్యానా లో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.పణి సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు కోటేశ్వరమ్మ, పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ సురేఖ, విద్యార్థిని విద్యార్థులు లాస్య ప్రియకు అభినందనలు తెలిపారు.

## చేపల చెరువు బహిరంగ వేలం



గుడిబండ నవంబర్ 20 జనంరిపోర్టర్: మండలంలోని కరికెర,కొంకల్లు పంచాయతీలోగల చేపల చెరువుల వేలంపాట నవంబర్ 23 వ తేదీన శనివారం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శిలు ఖాలందర్,హరీష్,లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 - 2025 సంవత్సరం గాను బహిరంగ వేలం ఉదయం 11 గంటలకు కరికెర చెరువు రాజ బండ చెరువు,హిరేతుర్పి చెరువులను అలాగే మధ్యాహ్నం రెండు గంటలకు కొంకల్లు చెరువు ను వేలంపాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేలం పాట సర్పంచ్లు, గౌరమ్మశివన్న, కవితఓబన్న, మండల యు.ఆర్.డి నాగరాజు నాయక్ ల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు ఈ వేలం పాటలో ఆసక్తిగల వ్యక్తులు డిపాజిట్ 10,000 రూపాయలు చెల్లించి పాల్గొనవచ్చని మరియు గ్రామపంచాయతీకి ఎటువంటి బకాయలు ఉండకూడదని. గ్రామపంచాయతీ షరతులతో వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ ని కలిసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





పోలవరం/నవంబర్ 20(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు%ూరా=ుజ% విజయవాడ జోనల్ చైర్మన్ గా బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టిన జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు , ఈ నేపథ్యంలో రెడ్డి అప్పలనాయుడు కి పుష్పగుచ్చానిచ్చి అభినందనలు తెలియజేసిన జనసేన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు .

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తికి రిమాండ్




అమరచింత వనపర్తి /నవంబర్ 20(జనం రిపోర్టర్): అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ పట్టుబడ్డ లో ఓ వ్యక్తిని పాలమూరు జిల్లా జైలుకు తరలించినట్లు ఎస్సై సురేష్ బుధవారం తెలిపా. అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించగా కిష్టం పల్లి సంజీవులు అనే వ్యక్తి అధికంగా మద్యం సేవించి పట్టుబడ్డట్లు తెలిపారు. ఇతనిని ఆత్మకూరు కేంద్రంలోని అడిషనల్ కోర్టులో ప్రవేశపెట్టగా జడ్జి జానకి ఆయనకు మూడు రోజుల సాధారణ జైలు శిక్ష విధించారని తెలిపారు. ఇతన్ని బుధవారం మహబూబ్ నగర్ జిల్లా జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో

## భారత రాజ్యాంగం ఆమోదం ఆత్మగౌరవ సభలు...

రామగుండం /నవంబర్ 20(జనం రిపోర్టర్): ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ, కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం ఆమోదం పొందిన రోజైనా, నవంబర్ 26న, (,26,11,1949 ) ఆత్మగౌరవసభలు ఘనంగా నిర్వహించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాగమగుండం అసెంబ్లీ నియోజకవర్గ కమిటీ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా కమిటీ తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగింది బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 2, సంవత్సరాల, 11 నెలల 18 రోజులు నిరంతరం శ్రమించి, భారత రాజ్యాంగాన్ని పూర్తి చేసిన రోజు 26,11,1949, గొప్ప సుదినం భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలకు చెట్టుకు పుట్టకు, జీవకోటికి హక్కులు కల్పించిన రోజు భూమి నుండి ఆకాశం వరకు సమస్త జీవకోటికి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే దేశ ప్రజలకు దిక్సూచి అయింది. భారత రాజ్యాంగం నవంబర్ 26, 19 49 నా ఆమోదం పొందినప్పటికీ జనవరి 26 1950లో మాత్రం అమల్లోకి వచ్చింది. బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నవంబర్ 26 నుండి బాబాసాహెబ్ డా అంబేద్కర్ వర్ధంతి అయినా డిసెంబర్ 6వరకు 10రోజులపాటు (26,11,2024, నుండి, 06,12,2024 వరకు)భారత రాజ్యాంగం ఆమోదం ఆత్మగౌరవ సభలు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు అన్ని మండలాలలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ యస్ వరుణ్ కుమార్ , జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య , రాష్ట్ర అధ్యక్షులు కాలారం వినయ్ కుమార్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి,మధు దిశ నిర్దేశంలో కార్నర్ మీటింగ్స్ ఏర్పాటుచేసి, బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం, దళిత బహుజనుల, ఆత్మగౌరం గురించి వివరించడం జరుగుతుంది.పది రోజులపాటు నిర్వహించే భారత రాజ్యాంగ ఆమోద మహోత్సవము ఆత్మగౌరవం కార్యక్రమానికి రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లోని ప్రజాప్రతినిధులను, అధికారులను, వివిధ రాజకీయ పార్టీల నాయకులను పేరుపేరునా ఆహ్వానించడం జరుగుతుంది. ఈ




కార్యక్రమమునకు విద్యార్థులు, ఉద్యోగస్తులు, ఉద్యమకారులు, సామాజికవేత్తలు, సాంస్కృతిక వాదులు, బుద్ధిష్టులు, ప్రజాస్వామ్యవాదులు, రాజ్యాంగ పరిరక్షణ వాదులు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో పని చేస్తున్న అంబేద్కర్ వాదులు ప్రతి ఒక్కరు మీ యొక్క సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమం నకు విచ్చేసి రాజ్యాంగం, హక్కులు, చట్టాలు, విధులు, అవగాహన, ఆలోచన ఆచరణ అనే విధంగా రాజ్యాంగ దినోత్సవ సభలో పాల్గొని, రాజ్యాంగం యొక్క విశిష్టతను తెలియజేస్తూ తెలుసుకుంటూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయం, మానవత్వంతో సామాజిక, సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ, లౌకిక, నైతిక పరమైనటువంటి పరివర్తనతో ఆత్మగౌరవ సంకేతాలుగా నిలిచేలా సభను కార్నర్ మీటింగ్స్ ను రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లోని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు.

## ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సి ఏర్పాటు చేయండి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




పోలవరం/నవంబర్ 20(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అసెంబ్లీలో గళం విప్పారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల తలరాతను మార్చే జీవో నెంబర్ 3 గురించి అసెంబ్లీలో మాట్లాడిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జీవో నెంబర్ 3 రద్దు చేయడం వల్ల గిరిజనుల మనుగడ వెనుకబడి పోతుందని తెలియజేశారు.. కావున ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ 3 ని అమలు చెయ్యాలని గౌరవ ముఖ్యమంత్రివర్యులుకు అసెంబ్లీలో తెలియజేశారు.. 2000 సంవత్సరం జీవో నెంబర్ 3 అమలు చేశారు,గౌరవ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు ఉపాధ్యాయ నియామకాలు స్థానిక ఎస్టీలకు ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సీకి నోటిఫికేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో తెలపడం జరిగింది... స్థానిక ఆదివాసీల నిరుద్యోగులకు నూరు శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించి పూర్తి న్యాయం చెయ్యాలని తెలిపారు...

## గృహ హింస కేసు నమోదు

వేటపాలెం/నవంబర్ 20(జనం రిపోర్టర్): గృహ హింస కేసు నమోదైనట్లు వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు బుధవారం విలేకరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన బొజ్జా తనమ్మై కు సంవత్సర ఆరు నెలలు క్రితం చీరాల మండలం బోయినవారిపాలెం కు చెందిన నక్కల రామకృష్ణతో వివాహం జరిగిందని, గత సంవత్సరం నుంచి తన భర్త, అత్తమామలు, ఆడపడుచు అదనపు కట్నం తీసుకురమ్మని వేధిస్తున్నారని, తన భర్త రోజు తాగి వచ్చి చిత్రహింసలకు గురి చేస్తున్నారని తనమ్మై ఫిర్యాదులో తెలిపారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఆర్ అండ్ ఆర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి కమిషనర్ ను కలిసిన లోకేష్ యువసేన నాయకులు బుడిపుట్టి సురేష్




వేలేరుపాడు/నవంబర్ 20(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం నిర్వాసితుల సమస్యల మీద మరియు ల్యాండ్ సమస్యల మీద మాట్లాడటం జరిగింది మీ సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం హనీ హామీ ఇవ్వడం జరిగింది ఇదే కాకుండా జగన్నాథపురం ఇంటి విలువలు పోవడానికి కారణమైన కొన్ని విషయాలు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. జగన్నాథపురం గ్రామంలో పోయిన ఇంటి విలువలను పునర్దిరిస్తం అని హామీ ఇవ్వడం జరిగింది ఈ విషయం పై వారం రోజులలో పూర్తి సమాచారం మీకు ఇస్తాం ఇంటి విలువలు పోయిన ప్రతి నిర్వాసితులకు న్యాయం చేస్తాం అని హామీ ఇచ్చిన కమిషనర్ వేలేరుపాడు మండలంలో వున్న జగన్నాథపురం గ్రామం లో తప్ప అన్ని గ్రామాల ఇంటి విలువలు మరియు ఆర్ అండ్ ఆర్ నిర్వాసితుల ప్యాకేజీ గత ప్రభుత్వంలో మంజూరైన అయినవే వున్నాయి ఎవరి పేర్లు కానీ ప్యాకేజీలు కానీ పోలేదు గమనించాలి అని ఆయన వివరణ ఇచ్చారు.


## వ్యవసాయం లాభసాటిగా చేసేందుకే పొలంబడి కార్యక్రమం




వేటపాలెం నవంబర్ 20 ( జనం రిపోర్టర్ ) వరి పైరును ఆశించే పురుగుల నివారణకు జీవామృతం, అజ్ఞాతరం వాడి నివారించుకోవాలని రైతులకు సూచించినట్లు మండల వ్యవసాయ అధికారి ఐ కాశీ విశ్వనాధ్ తెలిపారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని పం దిళ్ళపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలో నీ వరి పైరును అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్ బాపట్ల ప్రిన్సిపల్ సైంటిస్ట్ బి కృష్ణ వేణి, బాపట్ల ఉప్పునీటి పరిశోధనా కేంద్రం సైంటిస్ట్ డి. మధువాణి, సేంద్రీయ వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వి వాణిశ్రీ పాల్గొని పాత వరి వంగడాల అయిన బహు రూపీ ,మా పల్లె సాంబ, సిద్ధ సన్నాలు, మైసూర్ మల్లిక, నవారు పంటలను పరిశీలించారు పురుగులను నివారించుకోవాలని రైతులకు సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ భారతి, ఐ సి ఆర్ పి లు సుధాకర్ రావు, శ్రీనివాసులు, వెంకటరావు , కరీమున్నీసా, మరియు వీఏ చెన్నయ్య పాల్గొన్నారు.

### మండల సిపిఎం నూతన కార్యదర్శిగా

## తెల్లం దుర్గారావు ను ఏకగ్రీవంగా ఎన్నిక



జీలుగుమిల్లి/నవంబర్ 20 (జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ (మార్క్ లిస్ట్) 8వ మండల మహాసభలు పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గత మూడు సంవత్సరాలగా చేసిన ఉద్యమాలు సేవలు మరియు సంఘాల వారిగా పనితీరుపై శాఖ కార్యదర్శి తో పార్టీ నాయకులు చర్చించారు. రామన్న రోజుల్లో ఇటువంటి కార్యచరణ తీసుకునేటువంటి ఉద్యమాలు చేయాలన్న విషయాలపై చర్చించారు. ఎనిమిదో మహాసభ లో నూతన మండల కమిటీ 12 మంది నూతన కార్యదర్శిగా తెల్లం దుర్గారావు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## సూపర్ స్పెషాలిటీ మాతా శిశు ఆసుపత్రి శంకుస్థాపన సందర్భంగా ప్రటిష్ట బందోబస్తు ఏర్పాటు...

### హెలిప్యాడ్, శంకుస్థాపన, మీటింగ్ ప్రాంతాల పరిశీలన....

### - పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం /నవంబర్ 20(జనం రిపోర్టర్): గురువారం సూపర్ స్పెషాలిటీ మాతా శిశు ఆసుపత్రి శంకుస్థాపన సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ , పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు , మంచిర్యాల పట్టణ కేంద్రం లో జరుగు కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ (ఐజి) మంచిర్యాల డీసీపీ భాస్కర్ లతో కలిసి భద్రత ఏర్పాట్లు , బందోబస్తు ఏర్పాట్లను శంకుస్థాపన చేసే స్థలం, సభ వేదికను సందర్శించి భద్రత పరమైన ఏర్పాట్లను పరిశీలించారు. సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించి, మంత్రులు పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## సేవ రత్న బిరుదు అందుకున్న భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి సత్యభారతి దంపతులు



కాకినాడ జిల్లా, జగ్గంపేట, /నవంబర్ 20(జనం రిపోర్టర్): జగ్గంపేటకు చెందిన ఆధ్యాత్మిక సేవకులు, సేవ తత్పరులు కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, కార్యదర్శి సత్య భారతి దంపతుల కు సేవ రంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో శ్రీ సూర్య కళాశాల ప్రాంగణంలో శ్రీ శివానంద చారిటబుల్ ట్రస్ట్, విష్ణు దేవానంద స్వామీజీ, ఆధ్వర్యంలో సేవా రత్న బిరుదు అందించి జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ సేవకు సైనికుడిగా దాతృత్వానికి అభినవ కర్ణుడిగా ఆయన చేస్తున్న సేవలను అభినందిస్తున్నామని ఆయన సనాతన ధర్మం కోసం గోవుల రక్షణ కోసం, పాటుపడుతూ స్వామీలు భవానీలు పాదయాత్రలు చేస్తుంటే వారికి వసతి భోజన సదుపాయం కల్పిస్తూ హిందూ ధర్మాన్ని ముందుకు తీసుకెళుతున్న నాగేంద్ర చౌదరి దంపతులు అభినందనీయులుగా ఈరోజు గుర్తించి వారికి సేవారత్న బిరుదు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు పీఠాధిపతి పొడుగు ప్రసాద్ ఆచార్యులు భారతీయ ధర్మ పరిషత్ జాతీయ కార్య నిర్వహణ అధ్యక్షులు సాయి శర్మ ముమ్మిడివరపు లలిత బాబు మానేపల్లి వీర్రాజు గుప్తా బొండాడ రాజేష్ పులపర్తి శంకర్ అజయ్ పీఎస్ఆర్ స్వామి ముచ్చుపల్లి వీర్రాజు కొట్టేటి సత్తిబాబు కురుమళ్ళ శ్రీను రెడ్డి సాయి రుచి హెూటల్ మోహన్ సాయి కృష్ణ స్టాప్ పాల్గొన్నారు.

## గత ఐదేళ్ల పాలనలో పోలవరం 20 ఏళ్లు వెనక్కి పోయింది..

అమరావతి,: ఏపీ అసెంబ్లీలో పోలవరం ప్రాజెక్టుపై చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు పోలవరం ప్రాజెక్టు గురించి వివరించారు. డయాఫ్రం వాల్ ఉందో లేదో తెలియకుండా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఫేజ్ - 1, ఫేజ్ - 2 అని ఏ రోజూ మేం చెప్పలేదన్నారు. పోలవరంతో పాటుగా చింతలపూడి, హంద్రీనీవాలపై సీఎం చంద్రబాబు సమీక్ష చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్‌ను విధ్వంసం చేయడమే లక్ష్యంగా పని చేశారని విమర్శించారు. 2014-19 గత టీడీపీ పాలనలో 7 లక్షల కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే రూ.72 వేల కోట్లు ఇరిగేషన్‌కు కేటాయించామన్నారు. గత ఐదేళ్ల పాలనలో 12 లక్షల కోట్ల బడ్జెట్ ఉంటే ఇరిగేషన్‌కు 38 వేల కోట్లు మాత్రమే కేటాయించారని చెప్పారు. గత ఐదేళ్ల పాలనలో పోలవరం 20 ఏళ్లు వెనక్కి పోయిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్‌కు విడుదల చేసిన నిధులను గత ప్రభుత్వంలో డైవర్ట్ చేశారన్నారు. గత ఐదు నెలల్లోనే వారానికి రెండు సార్లు రివ్యూ పెట్టుకుంటూ ఇరిగేషన్ ప్రాజెక్టులను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. నదుల అనుసంధానం చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

## జీవో 16ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్, :** తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ రాజ్యాంగ విరుద్ధమని ప్రకటిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 16ను కొట్టివేసింది. ఈ జీవో ద్వారా దాదాపు 8,000 మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ తీసుకున్న నిర్ణయం చట్టపరంగా చెల్లదని హైకోర్టు తేల్చిచెప్పింది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖలలో ఎక్కువ మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం గమనార్హం. ఈ జీవో తెలంగాణ నిరుద్యోగుల జేఏసీ తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంది. నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్న ఈ చర్య రాజ్యాంగ విరుద్ధమని ఆరోపిస్తూ, వారు హైకోర్టును ఆశ్రయించారు. వారి ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, జీవో 16 చట్టప్రకారం నిలబడదని తీర్పునిచ్చింది. తాజా తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్టు ఉద్యోగుల్లో ఆందోళన పెరిగింది. హైకోర్టు తీర్పు తీరుతో తమ భవిష్యత్తు గందరగోళంలో పడిందని వారు చెబుతున్నారు. ఈ సంక్షోభ పరిష్కారానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకోబోయే చర్యలు ఎలాంటి మార్పు తీసుకురాగలవో వేచి చూడాల్సి ఉంది.

## అల్లరి మూకలకు ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ వార్నింగ్..



**న్యూఢిల్లీ,:** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని తొమ్మిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల పోలింగ్ ఈరోజు నేటి (బుధవారం) ఉదయం నుంచి కొనసాగుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటిన సమాజ్ వాదీ పార్టీ ఈ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామని గంపెడాశలు పెట్టుకుంది. తాజాగా పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఒక్క ఓటు కూడా వృథా కానప్పుడే సంపూర్ణ ఫలితాలు వస్తాయన్నారు. యూపీలోని ఓటర్లు తమ ఓటు హక్కును 100 శాతం వినియోగించుకునేందుకు తమ ఇళ్ల నుంచి బయటకు వస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈసీ నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తుందని అనుకుంటున్నాం.. ఎన్నికల్లో ఎవరూ అల్లర్లకు పాల్పడకూడదని పేర్కొన్నారు. తమ కార్యకర్తలు అన్ని బూత్‌లను పరిశీలిస్తున్నారు.. అన్ని చోట్లా వీడియోగ్రఫీ కొనసాగుతుందన్నారు. ఇలాంటి వారికి ప్రజా చైతన్యమే హెచ్చరిక అని అఖిలేష్ యాదవ్ తెలిపారు. ఇక, యూపీలోని మిరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, ఖైర్ , కర్హాల్, సిసామావు, ఫుల్‌పూర్, కతేహరి, మజ్వాన్ స్థానాలకు ఉప ఎన్నిక కొనసాగుతుంది. ఓటింగ్ ప్రక్రియ ఈరోజు సాయంత్రం 5గంటల వరకు కొనసాగుతుందని ఎలక్షన్ కమిషన్ పేర్కొనింది. బైపోల్ కోసం మొత్తం 1917 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు భారీగా పారామిలటరీ బలగాలను మోహరించింది. ఉప ఎన్నికల్లో 18.46 లక్షల మంది పురుషులు, 15.88 లక్షల మందికి పైగా మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బైపోల్ ఫలితాలు నవంబర్ 23వ తేదీన వెలువడనున్నాయి.

## సీఎం రేవంత్ పై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫైర్..



**హైదరాబాద్, :** సీఎం రేవంత్ పై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫైర్ అయ్యారు. "కేసీఆర్ మర్రిచెట్టు.. నువ్వు గంజాయి మొక్క. నన్ను రాక్షసుడు అంటున్నావ్.. ప్రజల కోసం నేను రాక్షసుడినే. నిన్న రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఏదో చేస్తాడని ఆశ ఉండే. అబద్ధాలు, ప్రమాణాలు చేసి రేవంత్ అధికారంలోకి వచ్చాడు. రేవంత్ రెడ్డి చీటర్, అబద్ధాల కోరు. తెలంగాణ ద్రోహి. తెలంగాణా కోసం నువ్వేం చేశావ్.. తెలంగాణా కోసం టీడీపీలో ఉన్న అందరం రాజీనామా చేస్తే నువ్వు తప్పించుకు పోయావ్. కాళోజీ నారాయణరావు నీకు పరిచాయమా? ఎప్పుడైనా కలిశావా? రేవంత్ రెడ్డి పిచ్చిమాటలు బంద్ చేయాలి. 7 సార్లు ఎమ్మెల్యేగా గెలిచా. ఏడాదిలో నువ్వేం చేశావ్.. నువ్వు చేసేవన్ని కేసీఆర్ పథకాలే. ప్రజలు కాదు కోటీశ్వరులు అయ్యేది నీ బంధువులే. కేసీఆర్ అనే చెట్టు మళ్ళీ మొలవనియ్య అంటున్నావ్.. నిన్న మీ మీటింగ్ కు మంత్రులు వచ్చారా? మంత్రి ఉత్తమ్, తుమ్మలనీ మీటింగ్ కు ఎందుకు రాలేదు. సోనియా గాంధీని బలి దేవతా అని.. ఇప్పుడేమో అమ్మ అంటున్నావ్. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ నీకు అపాయింట్ మెంట్ ఇస్తున్నారా? నీ పరిస్థితి నీకు అర్థం అవుతుందా? " అని ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రశ్నించారు. నిన్న జరిగింది వంచన సభ.. రేవంత్ మహిళలకు క్షమాపణ చెప్పాలని మాజీ స్పీకర్ మధుసూదనా చారి డిమాండ్ చేశారు. వరంగల్ లో చాలా మంది ముఖ్య మంత్రుల సభలు పెట్టారని.. కానీ రేవంత్ లాగా మాట్లాడలేదన్నారు. కల్లుతాగిన కోతిలాగా రేవంత్ మాట్లాడారని.. తుమ్మితే ఊడే ముక్కునీ పదవి అని విమర్శించారు. రేవంత్ నీ కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది.. మీ మంత్రుల సహకారమే నీకు లేదని ఆరోపించారు. రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిని మొలకెత్తనీయకుండా చేసే మొనగానివా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నాకు ముందస్తు బెయిల్ ఇవ్వండి.. హైకోర్టుకు ఆర్జీవీ




**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టును మరోసారి ఆశ్రయించారు వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ.. ఇప్పటికే క్వాష్ పిటిషన్ విషయంలో ఆర్జీవీకి హైకోర్టులో చుక్కెదురైన విషయం విదితమే కాగా.. అయితే, ఇప్పుడు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.. ఒంగోలు పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.. వర్మ క్వాష్ పిటిషన్ ను హైకోర్టు తోసి పుచ్చటంతో.. ఇప్పుడు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.. మరోవైపు, పోలీసుల నోటీసుల ప్రకారం.. ఈ నెల 19వ తేదీన మంగళవారం రోజు వర్మ పోలీసు విచారణకు హాజరుకావాల్సి ఉన్నా.. ఆ రోజు ఉదయమే ఈ రోజు విచారణకు రాలేను.. మరికొంత సమయం కావాలంటూ సంబంధిత పోలీసులకు వాట్సాప్ మెసేజ్ పెట్టారు.. ఇక, ఆ తర్వాత.. ఆర్జీవీ తరపున పోలీస్ స్టేషన్‌కు వచ్చిన న్యాయవాదులు.. సినిమా షూటింగ్ కారణంగా ఆర్జీవీ ఈ రోజు విచారణకు హాజరుకాలేకపోయారని.. కొంత సమయం ఇవ్వాలని కోరిన విషయం విదిమే.. మొత్తంగా పోలీస్ విచారణకు హాజరుకాని వర్మ.. ఇప్పుడు ముందుస్తు బెయిల్ పిటిషన్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.. ఇక, వివాదాస్పద దర్శకుడిగా ముద్రపడ ఆర్జీవీ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై రేపు హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది..

## ఏజెన్సీలో వణికిస్తున్న చలి..



**న్యూఢిల్లీ,:** తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి.. చలితో ప్రజలు వణికిపోతున్నారు.. ఇక, అల్లూరి జిల్లా ఏజెన్సీలో చలి వణుకు పుట్టిస్తుంది. రాత్రి ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కి పడిపోయాయి. ఏజెన్సీ వ్యాప్తంగా దట్టమైన పొగమంచు కురుస్తుంది. మినుములూరులో 9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవగా.. పాడేరులో 11 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దట్టమైన పొగమంచు, శీతల గాలులతో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. దీంతో పర్యటాక ప్రాంతాలు టూరిస్టులతో కోలాహలంగా మారాయి.. మరోవైపు.. తెలంగాణలోనూ ఉష్ణోగ్రతలు పడిపోయాయి.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి తీవ్రత పెరుగుతోంది. కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సింగిల్ డిజిట్‌లో టెంపరేచర్లు నమోదవుతున్నాయి. కొమురం భీం జిల్లా సిర్పూర్‌లో 9.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవగా.. ఆదిలాబాద్ జిల్లా పొచ్చెరలో 11.2 డిగ్రీలు, నిర్మల్ జిల్లా తాండ్రలో 11.7 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా ర్యాలీలో 12.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.. ఇక, హైదరాబాద్‌లోనూ క్రమంగా ఉష్ణోగ్రతలు కిందికి దిగుతున్నాయి.. దీంతో.. ఉదయం పూట బయట రోడ్డెక్కితే వణికిపోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి.. మొన్నటి కంటే నిన్న తక్కువ.. నిన్నటి కంటే నేడు తక్కువ అన్నట్టుగా రోజురోజుకి క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి ఉష్ణోగ్రతలు..

# కమ్ముకుంటున్న అణు మేఘాలు

**శరవేగంగా నాటకీయ పరిణామాలు**
**రష్యాపైకి ఉక్రెయిన్ దీర్ఘ శ్రేణి క్షిపణులు**
**అమెరికా అనుమతించిన మర్నాడే దాడులు**
**మండిపడ్డ పుతిన్, అణు దాడులకు నిర్ణయం!**
**ఉక్రెయిన్-అమెరికా సంయుక్త దాడిగా పరిగణన**
**ఆ మేరకు రష్యా అణు విధానానికి సవరణలు**
**అణుయుద్ధం రావచ్చు, సిద్ధంగా ఉండండి**
**ప్రజలకు నాటో సభ్య దేశాల 'వార్ గైడ్‌లైన్స్'**
**ఇంటింటికీ కరపత్రాలు, హెచ్చరిక మెయిళ్లు**



రష్యాపై యూఎస్ తయారీ దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణులతో ఉక్రెయిన్ దాడులు. తీవ్రస్థాయిలో మండిపడుతున్న రష్యా. దీన్ని అమెరికాతో కలిసి చేసిన సంయుక్త దాడిగానే పరిగణిస్తామని ప్రకటన. అణు దాడితో దీటుగా బదులిచ్చేందుకు వీలుగా రష్యా అణు విధానాన్ని సవరిస్తూ అధ్యక్షుడు పుతిన్ నిర్ణయం. 'ఏ క్షణాన్నయినా అణు యుద్ధం ముంచుకు రావచ్చు, జాగ్రత్తగా ఉండండి' అంటూ ప్రజలకు యూరప్ దేశాల 'వార్ గైడ్‌లైన్స్'. సోమవారం ఒక్క రోజే శరవేగంగా జరిగిన తీవ్ర ఆందోళనకర పరిణామాలివి! ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి తెర తీసి సరిగ్గా 1,000 రోజులు పూర్తయిన నాడే చోటుచేసుకున్న ఈ తీవ్ర పరిణామాలు గుబులు రేపుతున్నాయి. ఇప్పటికే నాల్కలు చాస్తున్న యుద్ధ జ్వాలలు మరింతగా విస్తరించి మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తాయా అన్న ఆందోళనలు సర్వత్రా తలెత్తుతున్నాయి. అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ విజయంతో ఉక్రెయిన్ యుద్ధానికి తెర పడుతుందని, పశ్చిమాసియా కల్లోలమూ కాస్త అదుపులోకి వస్తుందని భావిస్తున్న తరుణంలో అంతర్జాతీయంగా అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. పదవి నుంచి దిగిపోయే ముందు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఇందుకు బీజం పడింది. అమెరికా అందజేసిన దీర్ఘశ్రేణి క్షిపణులను రష్యాలో సుదూర లక్ష్యాలపై దాడుల నిమిత్తం వాడేందుకు ఉక్రెయిన్‌కు ఆయన అనుమతివ్వడం ఒక్కసారిగా ఉద్రిక్తతలను రాజేసింది. దీన్ని రెండు చేతులా అందిపుచ్చుకున్న ఉక్రెయిన్ మంగళవారమే రష్యాపై యూఎస్ దీర్ఘశ్రేణి ఆర్మీ టాక్టికల్ మిసైల్ సిస్టం (ఏటీఏసీఎంస్) బాలిస్టిక్ క్షిపణులను ఎడాపెడా ప్రయోగించింది. రష్యాలోని బ్రయాన్స్క్ ప్రాంతమే లక్ష్యంగా దాడులకు దిగింది. ఈ క్షిపణులను ఉక్రెయిన్ యుద్ధంలో వాడటం ఇదే తొలిసారి. అలాంటి చర్యలకు దిగితే తీవ్రస్థాయి ప్రతిస్పందన తప్పదని ఇప్పటికే హెచ్చరించిన రష్యా ఈ పరిణామంపై భగ్గుమంది. తమ భూభాగాలపైకి కనీసం ఆరు అమెరికా తయారీ ఏటీఏసీఎంఎస్ క్షిపణులు వచ్చి పడ్డాయని ధ్రువీకరించింది. వాటిలో ఐదింటిని కూల్చేయడంతో పాటు ఆరో దాన్నీ ధ్వంసం చేసినట్టు ప్రకటించింది.

### ఉక్రెయిన్‌పై రష్యా అణు దాడులు!

తాజా పరిణామాలపై రష్యా అధ్యక్షుడు పుతిన్ మండిపడుతున్నారు. మంగళవారం ఆయన రక్షణ తదితర శాఖల అత్యున్నత స్థాయి అధికారులతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ క్షిపణి దాడులను అమెరికాతో కలిసి చేసిన సంయుక్త దాడిగానే పరిగణించాలని నిర్ణయించారు. అందుకు వీలు కల్పించేలా దేశ అణు విధానానికి సవరణ కూడా చేశారు! దాని ప్రకారం సంప్రదాయ ఆయుధాలతో రష్యాపై జరిగే దాడికి ఏ అణ్వాయుధ దేశమైనా మద్దతిస్తే దాన్ని ఆ రెండు దేశాల సంయుక్త దాడిగానే పరిగణిస్తారు. సదరు దేశాలపై అణు దాడులకు దిగుతారా అన్నదానిపై సవరణలో స్పష్టత ఇవ్వలేదు. కాకపోతే రష్యాపై భారీ స్థాయి వైమానిక, బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణి దాడులు జరిగితే అణ్వాయుధాలతో బదులిచ్చేందుకు అది వీలు కల్పిస్తుండటం విశేషం! అంతేగాక మిత్ర దేశమైన బెలారస్‌పై దుందుడుకు చర్యలకు దిగినా అణ్వాయుధాలతో బదులు చెప్పేందుకు తాజా సవరణ అనుమతించనుంది! ఉక్రెయిన్‌కు మరింత సాయం చేయకుండా యూరప్ దేశాలను నియంత్రించడంతో పాటు అవసరమైతే దానిపై అణ్వాయుధ ప్రయోగానికి, అమెరికాపై సైనిక చర్యకు కూడా దిగడం పుతిన్ తాజా నిర్ణయాల ఉద్దేశమని భావిస్తున్నారు. అమెరికా దీర్ఘశ్రేణి క్షిపణులతో ఉక్రెయిన్ చేసిన తాజా దాడులకు బదులుగానే అణు విధాన సవరణ జరిగిందా అన్న ప్రశ్నకు క్రెమ్లిన్ అధికార ప్రతినిధి ద్మిత్రీ పెస్కోవ్ నేరుగా బదులివ్వలేదు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా అణు విధానాన్ని అప్‌డేట్ చేయాల్సిందిగా పుతిన్ ఆదేశించారంటూ నర్మగర్భంగా స్పందించారు. ఇటీవలి కాలంలో రష్యా అణు విధానానికి పుతిన్ సవరణ చేయడం ఇది రెండోసారి. రష్యాకు దన్నుగా ఉత్తర కొరియా సైన్యం కూడా ఉక్రెయిన్‌పై యుద్ధంలో పాల్గొంటుండటం తెలిసిందే. దీన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్టు అమెరికా ఇప్పటికే ప్రకటించింది. దీర్ఘశ్రేణి క్షిపణుల వాడకానికి అనుమతి దాని పర్యవసానమేనంటున్నారు. ఈ నేపథ్యంలో యుద్ధ జ్వాలలు త్వరలో కొరియా ద్వీపకల్పం దాకా విస్తరించినా ఆశ్చర్యం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బైడెన్ మతిలేని విధానాలతో ట్రంప్ పగ్గాలు చేపట్టే నాటికే ప్రపంచాన్ని పెనుయుద్ధం ముంగిట నిలిపేలా ఉన్నారని ఆయన కుమారుడు జూనియర్ ట్రంప్ మండిపడటం తెలిసిందే.

### నిత్యావసరాలు నిల్వ చేసుకోండి

తాజా పరిణామాలు మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసేలా కన్పిస్తుండటంతో యూరప్ దేశాలు భీతిల్లుతున్నాయి. అలాంటి పరిస్థితే తలెత్తితే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలంటూ స్వీడన్, ఫిన్లండ్, నార్వే, డెన్మార్క్ తదితర నాటో సభ్య దేశాలు తమ పౌరులను హెచ్చరించడం విశేషం. "ఏ క్షణంలోనైనా అణు యుద్ధం ముంచుకు రావచ్చు. సిద్ధంగా ఉండండి" అంటూ స్వీడన్ ఏకంగా ఇంటింటికీ కరపత్రాలే పంచుతోంది. 'సంక్షోభమో, యుద్ధమో వస్తే…' అనే శీర్షికతో కూడిన 52 లక్షల కరపత్రాలను సోమవారం నుంచి వారం పాటు పంచనుంది! అది నిజానికి 32 పేజీలతో కూడిన డాక్యుమెంట్. "మనపై ఎవరైనా దాడికి తెగబడితే దేశ స్వాతంత్ర్య పరిరక్షణకు అందరమూ ఒక్కటవుదాం" అని అందులో పౌరులకు స్వీడన్ ప్రభుత్వం పిలుపునిచ్చింది. దాంతోపాటు, "పిల్లల డైపర్లు, బేబీ ఫుడ్, దీర్ఘకాలం నిల్వ ఉండే ఆహార పదార్థాలు, మంచినీరు తదితరాలన్నింటినీ వీలైనంతగా సేకరించి పెట్టుకోండి" అని సూచించింది. అంతేగాక బాంబు దాడులు జరిగితే వాటిబారి నుంచి ఎలా తప్పించుకోవాలి, గాయపడితే రక్తస్రావాన్ని నిరోధించేందుకు, ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు ఏం చేయాలి, యుద్ధ బీభత్సం చూసి భీతిల్లే చిన్నారులను ఎలా సముదాయించాలి వంటి వివరాలెన్నో పొందుపరిచింది. "పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత స్వీడన్ ఇలాంటి చర్యకు దిగడం ఇది ఐదోసారి. నార్వే కూడా ఇలాంటి 'యుద్ధ' జాగ్రత్తలతో ప్రజలకు ఎమర్జెన్సీ పాంప్లెంట్లు పంచుతోంది. 'పూర్తిస్థాయి యుద్ధంతో పాటు ఏవైనా అనుకోని పరిస్థితులు ఎదురైతే వారం దాకా ఇల్లు కదలకుండా గడిపేందుకు సిద్ధపడండి' అంటూ అప్రమత్తం చేస్తోంది. డెన్మార్క్ కూడా కనీసం మూడు రోజులకు పైగా సరిపడా సరుకులు, మంచినీరు, ఔషధాలు తదితరాలు నిల్వ ఉంచుకోవాలంటూ తన పౌరులందరికీ ఇప్పటికే ఈ-మెయిళ్లు పంపింది! ఫిన్లండ్ కూడా అదే బాట పట్టింది. 'రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తీవ్రతరమవుతున్న నేపథ్యంలో ఎలాంటి పరిస్థితికైనా సిద్ధంగా ఉండండి. నిత్యావసరాలను వీలైనంతగా సేకరించి పెట్టుకోండి' అంటూ తన పౌరులకు ఆన్‌లైన్ బ్రోషర్లు పంపింది.

### అపారంగా అణ్వాయుధాలు

రష్యా వద్ద వేలాదిగా అణ్వాయుధాలు పోగు పడి ఉన్నాయి. ప్రపంచంలోకెల్లా అత్యధిక సంఖ్యలో అణు వార్‌హెడ్లున్న దేశం రష్యానే. 1994లో సోవియట్ నుంచి విడిపోయేనాటికి ఉక్రెయిన్ వద్ద కూడా భారీగానే అణ్వాయుధాలుండేవి. ఆ జాబితాలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశంగా ఉక్రెయిన్ ఉండేది. కానీ రష్యాతో ఒప్పందంలో భాగంగా తన అణ్వాయుధాలన్నింటినీ నాశనం చేసింది. కాకపోతే అమెరికాతో పాటు అణు సంపత్తి ఉన్న పలు దేశాలు ఉక్రెయిన్‌కు దన్నుగా ఉన్నాయి.

### క్షిపణులే మాట్లాడతాయి

భారీ క్షిపణి దాడులకు మాకు అనుమతి లభించిందంటూ మీడియా ఏదేదో చెబుతోంది. కానీ దాడులు జరిగేది మాటలతో కాదు. వాటిని ముందుగా చెప్పి చేయరు. ఇక మా తరఫున క్షిపణులే మాట్లాడతాయి.

## విసుగొచ్చేదాకా మాట్లాడించే కృత్రిమ మేధ చాట్‌బాట్ మాటలతో మభ్యపెట్టి యూజర్ల డేటాను కాపాడే ప్లాన్ కొత్తగా ఆవిష్కరించిన బ్రిటిష్ టెలికం కంపెనీ వర్జిన్ మీడియా ఓ2 ఎలా పనిచేస్తుంది?

వర్జిన్ మీడియా ఓ2 సంస్థకు చెందిన యూజర్లకు స్కామర్లు చేసే నకిలీ/స్పామ్ ఫోన్‌కాల్స్‌ను కృత్రిమమేధ చాట్ అయిన 'డైసీ'బామ్మ రెప్పపాటులో కనిపెడుతుంది. వెంటనే స్కామర్లతో యూజర్లకు బదులు ఈ బామ్మ మాట్లాడటం మొదలెడుతుంది. తమతో మాట్లాడేది నిజమైన బామ్మగా వాళ్లు పొరబడేలా చేస్తుంది. అవతలి వైపు నుంచి కేటుగాళ్లు మాట్లాడే మాటలను సెకన్లవ్యవధిలో అక్షరాల రూపంలోకి మార్చి ఆ మాటలకు సరైన సమాధానాలు చెబుతూ వేరే టాపిక్‌లోకి సంభాషణను మళ్లిస్తుంది. 'కస్టమ్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్'వంటి అధునాతన సాంకేతికతలను ఒడుపుగా వాడుకుంటూ అప్పటికప్పుడు కొత్తకొత్త రకం అంశాలను చెబుతూ సంభాషణను సాగదీస్తుంది. ఓటీపీ, బ్యాంక్ ఖాతా వివరాలు అడుగుతుంటే వాటికి సమాధానం చెప్పకుండా తాను పెంచుకున్న పిల్లి పిల్ల కేశసంపద గురించి, పిల్లి చేసే అల్లరి గురించి, తన కుటుంబసభ్యుల సంగతులు.. ఇలా అనవసరమైన అసందర్భమైన అంశాలపై సుదీర్ఘ చర్చలకు

## సైబర్ కేటుగాళ్ల పనిపట్టే ఏఐ బామ్మ




తెరలేపుతుంది. సోది కబుర్లు చెబుతూ అవతలి వైపు స్కామర్లు విసిగెత్తిపోయేలా చేస్తుంది. అయినాసరే బామ్మ మాటలగారడీలో స్కామర్లు పడకపోతే తప్పుడు చిరునామాలు, బ్యాంక్ ఖాతా వివరాలు కొద్దిగా మార్చేసి చెప్పి వారిని తికమక పెడుతుంది. ఓటీపీలోని నంబర్లను, క్రెడిట్, డెబిట్ కార్డు అంకెలను తప్పుగా చెబుతుంది. ఒకవేళ వీడియోకాల్ చేసినా అచ్చం నిజమైన బామ్మలా తెరమీద కనిపిస్తుంది. వెచ్చదనం కోసం ఉన్ని కోటు, పాతకాలం కళ్లజోడు, మెడలో ముత్యాలహారం, తెల్లని రింగురింగుల జుట్టుతో కనిపించి నిజమైన బ్రిటన్ బామ్మను మైమరిపిస్తుంది. యాసను సైతం ఆయా కేటుగాళ్ల యాసకు తగ్గట్లు మార్చుకుంటుంది. లండన్‌కు చెందిన వీసీసీపీ ఫెయిత్ అనే క్రియేటివ్ ఏజెన్సీ ఈ బామ్మ 'స్థానిక' గొంతును సిద్ధంచేసింది. తమ సంస్థలో పనిచేసే ఒక ఉద్యోగి బామ్మ నుంచి తీసుకున్న స్వర నమూనాలతో ఈ కృత్రిమ గొంతుకు తుదిరూపునిచ్చింది.

### కేటుగాళ్ల సమాచారం పసిగట్టే పనిలో...

మన సమాచారం స్కామర్లకు చెప్పాల్సిందిపోయి స్కామర్ల సమాచారాన్నే ఏఐ బామ్మ సేకరించేందుకు ప్రయత్నిస్తుంది. సుదీర్ఘకాలంపాటు ఫోన్‌కాల్ ఆన్‌లైన్‌లో ఉండేలా చేయడం ద్వారా ఆ ఫోన్‌కాల్ ఎక్కడి నుంచి వచ్చిందనే వివరాలు తెల్సుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం, నిఘా సంస్థలకు అవకాశం చిక్కుతుంది. "ఎక్కువసేపు ఈ బామ్మతో ఛాటింగ్‌లో గడిపేలా చేయడంతో ఇతర యూజర్లకు ఫోన్‌చేసే సమయం నేరగాళ్లను తగ్గిపోతుంది. స్కామర్లు తమ విలువైన కాలాన్ని, శ్రమను బామ్మ కారణంగా కోల్పోతారు. ఇతరులకు స్కామర్లు ఫోన్‌చేయడం తగ్గుతుంది కాబట్టి వాళ్లంతా స్కామర్ల చేతిలో బాధితులుగా మిగిలిపోయే ప్రమాదం తప్పినట్లే"అని వర్జిన్ మీడియా ఓ2 ఒక ప్రకటనలో పేర్కొంది.

# పిల్లలకు స్థైర్యం నేర్పుదాం!



1959 నవంబర్ 20న బాలల హక్కుల ఒప్పందాన్ని ఆమోదించిన సందర్భంగా ఐక్యరాజ్యసమితి ఆ తేదీని 'ప్రపంచ బాలల దినోత్సవం'గా గుర్తించింది. ఈ ఏటి బాలల దినోత్సవాన 'భవిష్యత్తును వినండి' అంటూ పెద్దలకు పిలుపునిచ్చారు. బాలల ఆలోచనలకు, ప్రాధాన్యతలకు అనుకూలంగా పెద్దల చర్యలు ఉండాలంటే మరి వారు పిల్లలు చెప్పేది వినాల్సిందే! ఏ దేశానికైనా అత్యంత విలువైన ఆస్తి పిల్లలే. భారత జనాభాలో 40 శాతం మంది 18 ఏళ్ల లోపు బాలలే. అయితే, జాతీయ నేర రికార్డుల బ్యూరో లెక్కల ప్రకారం, 2022లో బాలలపై 1,62,449 నేరాలు నమోదయ్యాయి. అంటే ప్రతి నాలుగు నిమిషాలకు పిల్లలపై ఒక నేరం జరుగుతున్నది. 2021తో పోలిస్తే సాధారణ నేరాలు 4.5శాతం తగ్గాయి. కానీ బాలలపై నేరాలు మాత్రం 8.7శాతం పెరిగాయి. మరోవైపు విద్యార్థుల ఆత్మహత్యలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. 2022లో పది వేల మంది బాలలు ఆత్మహత్య చేసుకున్నారు! ఇలాంటి పరిస్థితుల్లో మనం బాలలకు వ్యాకరణంలా, గణితంలా -స్థైర్యాన్ని కూడా బోధించక తప్పదు. చిన్నతనం నుండే అపారమైన సవాళ్లను అధిగమించిన వ్యక్తుల స్ఫూర్తిదాయక జీవిత చరిత్రలు బాలలను సాహసవంతులుగా మార్చగలవు. వారిని వారు రక్షించుకోవటమే కాదు, ఇతరులనూ కాపాడగలిగే స్థైర్యాన్ని నింపగలవు. ఇలాంటి స్థైర్యాన్ని ప్రదర్శించినవారిని ప్రభుత్వమూ విధిగా గుర్తించాలి. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వాలు సాహస బాలలను గుర్తించి అవార్డులతో సత్కరించాలి. వారి సాహస గాథలను ప్రచారం చేయాలి. బాలకృష్ణుడి వలె ప్రమాదాల నుంచి క్షేమంగా తప్పుకొనే నైపుణ్యాన్ని బాలలకు నేర్పించాలి. ఉదాహరణకు నేరాలు ఒంటరి బాలలపై జరుగుతాయి. కాబట్టి పిల్లలు స్నేహితులతో కలిసి తిరగడం కీలకం. ఒక్కరు తోడున్నా నేరం జరిగే అవకాశాలు బాగా తగ్గుతాయి. 'వద్దు' అని స్థిరంగా చెప్పగలగటం, 'కాపాడండి' అని గట్టిగా అరవడం, వేగంగా పరుగెత్తడం, చొరవతో సాయం కోరడం… వంటివి పిల్లలకు నేర్పాలి. బాలల వయసు బట్టి ఈ నైపుణ్యాల బోధన ఆధారపడి ఉండాలి. అలాగే 100, 1098 వంటి హెల్ప్ లైన్‌కు ఫోన్ చేయడం, సహాయక ఏప్‌లను వినియోగించడం సాధ్యమైనంత త్వరగా పిల్లలకు నేర్పాలి. జట్టుగా ఆడే ఆటల్లో పాల్గొనటం, సేవా కార్యక్రమాలలో భాగస్వాములవడం కూడా బాలల్లో స్థైర్యాన్ని నింపుతాయి. బాలల పత్రికలు, బాలల చలన చిత్రాల పాత్ర కూడా ఎంతో కీలకం. ఇప్పుడు ఉమ్మడి కుటుంబాలు లేవు. కాబట్టి ఏ సమస్య వచ్చినా పిల్లలు తల్లిదండ్రులకు మాత్రమే చెప్పుకోగలరు. నిస్సంకోచంగా అలా చెప్పుకునే అవకాశం వారికి ఉండాలి. అందుకు తగ్గట్టుగా తల్లిదండ్రులు పిల్లలతో స్నేహంగా మెలగాలి. "భారతదేశం నా మాతృభూమి" అనీ "నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్నీ గౌరవిస్తాను" అనీ ప్రతి రోజూ మన స్కూళ్లలో పైడిమర్రి వెంకట సుబ్బారావు రచించిన ప్రతిజ్ఞను బాలలు పలుకుతారు. కానీ మరి తల్లిదండ్రుల మాటేమిటి? ఐస్‌లాండ్ వంటి కొన్ని దేశాలలో తల్లిదండ్రులకూ ప్రతిజ్ఞను తప్పనిసరి చేశారు. పిల్లలకు తగు సమయం కేటాయిస్తామని, వారు మంచి పనులు చేసినప్పుడు ప్రశంసిస్తామని, అవసరమైనప్పుడు 'నో' చెప్పినా స్వీకరిస్తామని, పిల్లలు తగిన ఆహారమూ నిద్రా వ్యాయామమూ లభించేట్టు చూస్తామని తల్లిదండ్రులు ప్రతిజ్ఞ చేస్తారు. ఇందువల్ల ఐస్‌లాండ్‌లో పదహారేళ్ళ లోపు యువతలో 1998 నుంచి 2016 మధ్యలో తాగుడు అలవాటు 42 శాతం నుంచి 5 శాతానికి, సిగరెట్ అలవాటు 23 శాతం నుంచి 3 శాతానికి, గంజాయి అలవాటు 17 శాతం నుంచి 7 శాతానికీ తగ్గిపోయింది. లైంగిక నేరాల నుంచి బాలలను రక్షించేందుకు తెచ్చిన పోక్సో చట్టం 2012, నిబంధన 3(5) ప్రకారం సమగ్రమైన బాలల పరిరక్షక విధానాన్ని రూపొందించి, రాష్ట్రంలోని అన్ని సంస్థలలోనూ అది అమలయ్యేట్టు చూడాలి. పోక్సో చట్టం సెక్షన్ 19 ప్రకారం ఏదైనా సంస్థ పరిధిలో బాలలపై నేరం జరిగినా, జరిగే అవకాశం ఉన్నా ఆ సంస్థ యజమాని వెంటనే పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. తప్పనిసరిగా రిపోర్ట్ చేయాల్సిన బాధ్యతను నిర్వర్తించడంలో వారు విఫలమైతే వారికి ఏడాది జైలు శిక్ష విధించవచ్చు. పోక్సో చట్టం నిబంధన 3(4) ప్రకారం బాలలు సందర్శించే అన్ని సంస్థలు, పాఠశాలలు, క్రెష్‌లలో సిబ్బందికి, ఉపాధ్యాయులకు ఏమైనా నేర చరిత్ర ఉన్నదా అని పోలీసుశాఖ చేత క్రమబద్ధంగా తనిఖీ చేయాలి. పోక్సో చట్టం కింద పడే శిక్షల తీవ్రత గురించి అవగాహన పెంచితే నేరాలు తగ్గవచ్చు. పోక్సో చట్టం ప్రకారం ఏర్పాటైన ప్రత్యేక న్యాయస్థానాలు దేశవ్యాప్తంగా విధిస్తున్న తీవ్రమైన కఠిన శిక్షల గూర్చి తెలిసిన వారెవరైనా పిల్లలను హింసించాలన్న ఆలోచనకే భయపడతారు. 18 ఏళ్ళ లోపు బాలలపై లైంగిక హింసకు పాల్పడితే ఇరవై ఏళ్ళ వరకు జైలు శిక్ష విధిస్తారు. ఈ నేరం చేసింది బంధువులు, ప్రభుత్వ ఉద్యోగులు, పాఠశాల సిబ్బంది, వసతి గృహ సిబ్బంది ఐతే మరణ శిక్షకు కూడా ఆస్కారం ఉంటుంది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో ప్రత్యేక న్యాయస్థానాలు త్వరితంగా విచారణ పూర్తి చేసి నేరస్థులకు మరణశిక్షలు విధించాయి. భారత ప్రభుత్వ లైంగిక నేరస్థుల జాతీయ డేటాబేస్‌లో 10.69 లక్షల మంది లైంగిక నేరస్థుల వివరాలు- పేర్లు, చిరునామాలు, ఫోటోలతో సహా పోలీస్ శాఖకు అందుబాటులో ఉన్నాయి. ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా వంటి కొద్ది దేశాలలో మాత్రమే ఈ అవకాశం ఉన్నది. అమెరికాలోనైతే ఈ నేరస్థుల సమాచారం సామాన్యులకు కూడా అందుబాటులో ఉన్నది. భారత్ కూడా ఈ దిశగా ముందడుగు వేయాలి. బాలల హక్కులను పరిరక్షించడం సమిష్టి బాధ్యత.


# కాంగ్రెస్ కీలక నిర్ణయం..!!



**న్యూఢిల్లీ,:** జార?ండ్‌లో రెండో విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జోరుగా కొనసాగుతోంది. మొత్తం 38 నియోజకవర్గాల్లో పలువురు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటోన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి నిల్చున్నారు. అటు మహారాష్ట్రలో 288 నియోజకవర్గాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటోన్నారు. జార?ండ్‌తో పోల్చుకుంటే మహారాష్ట్రలో తొలి రెండు గంటల్లో పోలింగ్ మందకొడిగా సాగడం గమనార్హం. మధ్యాహ్నం 3 గంటల సమయానికి జార?ండ్‌లో 61.47 శాతం మేర పోలింగ్ రిజిస్టర్ అయింది. మహారాష్ట్రలో ఈ సంఖ్య 45.53 శాతమే. ఈ రెండింటితో పాటు దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో ఉప ఎన్నికల పోలింగ్ కూడా ముమ్మరంగా సాగుతోంది. మహారాష్ట్రలోని నాందెడ్ లోక్‌సభ నియోజకవర్గానికీ ఉప ఎన్నిక నేడే జరుగుతోంది. కాంగ్రెస్ సిట్టింగ్ లోక్‌సభ సభ్యుడు వసంత్ రావ్ బల్వంత్ రావ్ చవాన్ మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక అవసరమైంది. పాలక్కాడ్- కేరళ, ఛబ్బేవాల్- పంజాబ్, గిద్దర్‌బాహా- పంజాబ్, దేరా బాబా నానక్- పంజాబ్, బర్నాలా- పంజాబ్, ఘజియాబాద్- ఉత్తర ప్రదేశ్, మఝువాన్- ఉత్తర ప్రదేశ్, మీరాపూర్- ఉత్తర ప్రదేశ్, ఖైర్- ఉత్తర ప్రదేశ్, ఫూల్‌పూర్- ఉత్తర ప్రదేశ్, కుందార్కి- ఉత్తర ప్రదేశ్, కర్హాల్, కటేహారి- ఉత్తర ప్రదేశ్, కేదార్‌నాథ్- ఉత్తరాఖండ్ నియోజకవర్గాలకు ఉప ఎన్నిక కొనసాగుతోంది. ఆయా ఎన్నికల ఫలితాలు ఈ నెల 23వ తేదీన వెలువడతాయి. కాగా- పోలింగ్ ప్రక్రియ మగిసిన వెంటనే ఎగ్జిట్ పోల్స్ వెలువడనున్నాయి. మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలపై తాము నిర్వహించిన సర్వేలు, ఎగ్జిట్ పోల్స్‌పై తమ అంచనాలను వెల్లడించనున్నాయి. ఇదివరకు హర్యానా, జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలపై ఎగ్జిట్ పోల్స్ అంచనాలు పెద్దగా వాస్తవ రూపాన్ని దాల్చని నేపథ్యంలో ఈ సారి ఎలా ఉంటాయనేది ఆసక్తి రేపుతోంది. కాగా- ఈ పరిణామాల మధ్య అఖిల భారత కాంంగ్రెస్ కమిటీ కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఎగ్జిట్ పోల్స్ సందర్భంగా టీవీ ఛానళ్లు, వివిధ మీడియా సంస్థలు నిర్వహించబోయే డిబేట్లల్లో పాల్గొనకూడదని నిర్ణయించింది. ఈ చర్చల్లో పార్టీ తరఫున ఎవ్వరూ పాల్గొనకూడదని ఆదేశించింది. ఒకవేళ ఎవరైనా పాల్గొంటే అది వారి వ్యక్తిగత అభిప్రాయమౌతుందని పేర్కొంది. టీవీ ఛానళ్లు తమ టీఆర్పీ రేటింగ్స్‌ను పెంచుకోవడానికి ఇలాంటి డిబేట్లను పెడుతుంటాయని కాంగ్రెస్ పార్టీ అభిప్రాయపడుతోంది. ఈ ఏడాది ముగిసిన లోక్‌సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్‌కు కూడా కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. ప్రజా తీర్పు ఈవీఎంలల్లో నిక్షిప్తమైందని, రాజెవరో, బంటెవరో ఓట్ల లెక్కింపులో తేలుతుందని పేర్కొంది.

## జీడిమెట్ల పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదం..

# కార్మికుడి మృతి.. మరో ముగ్గురి పరిస్థితి..



**హైదరాబాద్, :** ఒక్కోసారి చిన్నపాటి నిర్లక్ష్యంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఆస్తితో పాటు ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం కూడా ఉంది. తాజాగా హైదరాబాద్ శివారులోని జీడిమెట్ల ఆరోరా పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రియాక్టర్ లో కెమికల్ మిక్స్ చేస్తుండగా అగ్ని ప్రమాదం జరిగింది.. ఈ ప్రమాదంలో సూరారానికి చెందిన కార్మికుడు అనిల్ కుమార్ మృతి చెందగా, మరో ముగ్గురు కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి.. గాయపడిన కార్మికులను సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ కు గుట్టు చప్పుడు కాకుండా తరలించారు.. ఆ తర్వాత బంధువులకు సమాచారమిచ్చారు. కంపెనీ దగ్గరకు చేరుకున్న బాధిత బంధువులకు సమాచారం ఇవ్వడం లేదు. ఘటన స్థలానికి చేరుకున్న సూరారం పోలీసులు, ఫైర్ సిబ్బంది ఎందుకు సమాచారం ఇవ్వలేదని యాజమాన్యాన్ని ప్రశ్నించారు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. గతేడాది మార్చి ఒకటిన కూడా ఆరోరా ఫార్మాస్యూటికల్స్ కంపెనీలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆ పరిశ్రమలో రియాక్టర్ పేలి చెలరేగిన మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో.. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. వారు ఈ పరిశ్రమలో కార్మికులుగా పని చేస్తున్నట్లు తెలిసింది. కార్మికులు రవీందర్‌రెడ్డి(25), కుమార్(24)గా పోలీసులు గుర్తించారు. వారి మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఘటనను చూసిన స్థానికులు భయాందోళనకు గురయ్యారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఢిల్లీ హైకోర్టులో కేంద్ర మాజీమంత్రి చిదంబరానికి బిగ్ రిలీఫ్



**న్యూఢిల్లీ,:** ఎయిర్‌సెల్- మ్యాక్సిస్ మనీలాండరింగ్ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి పి.చిదంబరానికి ఢిల్లీ హైకోర్టులో బిగ్ రిలీఫ్ దొరికింది. ఆయనపై విచారణకు అనుమతిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై న్యాయస్థానం స్టే ఇచ్చింది. సింగిల్ జడ్జి ధర్మాసనం ఈమేరకు ఈడీకి నోటీసులు ఇచ్చింది. అయితే, ఎయిర్ సెల్- మ్యాక్సిస్ కేసులో చిందంబరం, ఆయన కుమారుడు కార్తీ చిదంబరంపై ట్రయల్ కోర్టులో ఈడీ ఛార్జిషీట్‌లు దాఖలు చేయడంతో.. కేంద్ర మాజీమంత్రిపై విచారణకు ట్రయల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఆ ఉత్తర్వులను నిలిపివేయాలంటూ చిందంబరం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. తాజాగా విచారణకు స్టే విధించింది. కాగా, పి. చిదంబరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా విధులు నిర్వహించినప్పుడు ఎయిర్‌సెల్- మ్యాక్సిస్ ఒప్పందంలో ఫారిన్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు అనుమతుల్లో అవకతవకలు జరిగాయని అనేక ఆరోపణలు వచ్చాయి. ఈక్రమంలోనే చిదంబరంతో పాటు ఆయన కుమారుడు కార్తీ చిదంబరంపై పోలీసులు కేసు నమోదు చేసింది. అయితే, ఈ కేసుకు సంబంధించి 2018లో సీబీఐ, ఈడీ రెండు వేర్వేరు ఛార్జిషీట్లను దాఖలు చేసింది.

## టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు గుడ్‌న్యూస్..!



**అమరావతి,:** టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త చెప్పారు మంత్రి పొంగూరు నారాయణ.. త్వరలోనే లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించేలా ముందుకెళ్తున్నాం అన్నారు.. శాసనమండలిలో టిడ్కో ఇళ్లపై ఎమ్మెల్సీలు తిరుమల నాయుడు, దువ్వారపు రామారావు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన మంత్రి నారాయణ.. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్ల కోసం 5546.48 కోట్లు రుణం వివిధ రూపాల్లో తీసుకుందన్నారు.. టీడీపీ ప్రభుత్వం 5 లక్షల ఇళ్లకు అడ్మినిస్ట్రేటివ్ అనుమతులిస్తే వాటిని 2,61,660కు తగ్గించేసిందని విమర్శించారు.. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా గత టీడీపీ ప్రభుత్వంలో హైటెక్నాలజీ, హై క్వాలిటీతో ఇళ్ల నిర్మాణం చేపట్టాం. గత ప్రభుత్వం పై మాపై కక్షతో లబ్దిదారుల పట్ల దారుణంగా వ్యవహరించారని ఆరోపించారు.. ఇళ్లు ఇవ్వని వారి పేరు మీద కూడా బ్యాంకు లోన్ లు తీసుకోవడంతో లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని.. లబ్దిదారులకు తిరిగి చెల్లించాల్సిన డబ్బులు ఇవ్వకపోవడంతో మున్సిపల్ ఆఫీస్ ల చుట్టూ తిరుగుతున్నారు. ఇక, గత వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్ లో పెట్టేశారని దుయ్యబట్టారు మంత్రి నారాయణ.. అయితే, టిడ్కో ఇళ్లకు రంగులు మార్చడం కోసం ఏకంగా 300 కోట్ల రూపాయాలు ఖర్చు చేశారని మండిపడ్డారు.. టిడ్కో ఇళ్లకు మౌళికవసతుల కల్పన కోసం 5200 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశామని.. త్వరలోనే లబ్దిదారుల సమస్యలు పరిష్కరించేలా ముందుకెళ్తున్నాం అని స్పష్టం చేశారు మంత్రి పొంగూరు నారాయణ..

# ఆనందాంధ్రను ఆవిష్కరించే బడ్జెట్!



ఆనందాంధ్రను ఆవిష్కరించే విధంగా రాష్ట్ర బడ్జెట్ రూపొందించారు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్. పన్నుల బాదుడు జోలికి పోకుండా కొత్త ఆదాయ వనరులను అన్వేషిస్తూ, మూలధన వ్యయాన్ని పెంచుతూ రాష్ట్రాన్ని ప్రగతిబాట పట్టించే విధంగా బడ్జెట్‌లో బాటలు వేశారు. అభివృద్ధి పూర్తిగా అడుగంటి ఏపీ అస్తిత్వమే ప్రశ్నార్థకమయిన వేళ రాష్ట్ర భవిష్యత్తును కాచుకోవడమే లక్ష్యంగా విధ్వంస ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ మహాయజ్ఞానికి ఎన్డీయే 2.0 ప్రభుత్వం సమగ్ర ఆర్థిక ప్రణాళికను రూపొందించింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తీర్చిదిద్దిన 2024-25 ఆర్థిక సంవత్సరం పూర్తి స్థాయి బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ నవనిర్మాణం దిశగా కొత్త అడుగులువేసింది. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి పునరంకితమవుతూ నిధుల కేటాయింపులు చేశారు. అభివృద్ధి సంక్షేమం, ఎన్నికల హామీల అమలు, రాజధాని, పోలవరం నిర్మాణం వంటి అనేక ఒత్తిళ్ల మధ్య కూడా భారీ కసరత్తు చేసి భారీ బడ్జెట్‌ను రూపొందించారు. ఏ వర్గాన్ని అసంతృప్తి పరచకుండా దీర్ఘకాలంలో చేకూరే ప్రయోజనాలు.. ప్రస్తుతం చేకూరే ప్రయోజనాలు, హామీలు, భరోసాలు బాగానే కల్పించారు. బడ్జెట్ రూపొందించే సమయంలో వాస్తవికతను ప్రజల కళ్లకు కట్టారు. భారమైనా భారీగానే బడ్జెట్ కేటాయింపులు జరిపి సమస్యలకు తలోగ్గేదిలేదన్న తెగువను కనబర్చారు ఆర్థిక మంత్రి.

### రాజధానికి నిధులు..

విధ్వంసమైన రాష్ట్ర పునర్నిర్మాణానికి, అన్ని వర్గాల అభ్యున్నతికి ఆర్థిక మంత్రి కేశవ్ తొలి పద్దు వేగుచుక్కలా పొడిచింది. రాజధానికి నిధులిచ్చింది. పోలవరానికి వరాలు కురిపించింది. అమరావతి, పోలవరాన్ని వేగంగా నిర్మించాలన్న సీఎం చంద్రబాబు లక్ష్యాలకు అనుగుణంగా అన్నివైపుల నుంచి సహకారం లభిస్తుంది. అమరావతి రాజధాని నిర్మాణానికి, భూములిచ్చిన రైతులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలకు కలిపి రూ.3,445 కోట్లు కేటాయించారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణాన్ని ఒక కొలిక్కి తేవాలన్న లక్ష్యంగా పెట్టుకున్న చంద్రబాబు ప్రభుత్వం భారీగా కేటాయింపులు చేశారు. ఒకవైపు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల సాయానికి పచ్చజెండా ఊపిన ప్రభుత్వం రాజధాని పనులు పరుగులు పెట్టించేందుకు బడ్జెట్‌లో ఇతోధికంగా నిధులు ఇచ్చింది. రాబోయే నాలుగు నెలల్లో ఈ నిధులతో అమరావతి నిర్మాణ పనులు పరుగులు తీయనున్నది. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల కింద ఆస్తులు సృష్టించేలా మూలధన వ్యయం చేసేందుకు రూ.32,712 కోట్లు కేటాయించారు..

### పోలవరానికి వరాలు..

అయిదు కోట్ల ఆంధ్రుల జలదేవాలయం పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 5.445 కోట్లు కేటాయించడం అభినందనీయం. పోలవరం ప్రాజెక్టు తొలి దశకు రూ.12,127 కోట్లు ఇచ్చేందుకు మోడీ ప్రభుత్వం అంగీకరించింది. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం సహా మిగిలిన నిర్మాణ పనులు 2027 మార్చినాటికి పూర్తి చేసి జాతికి అంకితం చెయ్యనున్నారు.. అమరావతి, పోలవరం నిర్మాణాలను పరుగులు తీయించాలని నిర్ణయించడం సీఎం చంద్రబాబు దీక్షా దక్షతలకు అద్దం పడుతుంది. 2025, న్యూ ఇయర్‌లో ఆంధ్రప్రదేశ్ గేరు మార్చబోతున్నది. ఏపీని వెలుగుల వైపు మళ్లించబోతున్నారు.

### తొలి పద్దులోనే సూపర్ సిక్స్

తన తొలి పద్దులోనే సూపర్ సిక్స్ పథకాలకు ప్రాధాన్యత ఇస్తూ పేదల గుండెల్లో ఎన్డీయే ప్రభుత్వానికి పెద్దపేట వేశారు. అన్నదాతా సుఖీభవా అంటూ, అమ్మకు వందనాలు పలికింది తొలిపద్దు. ఆడబిడ్డ నిధితో పాటు త్వరలోనే కొత్త సంక్షేమ పథకాలు ప్రారంభం కాబోతున్నాయని సంకేతాలిచ్చింది. జగన్ జమానాలో మంగళం పాడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా మళ్లీ స్వయం ఉపాధి పథకాలు చేపట్టేందుకు వీలుగా రాయితీపై రుణాలిచ్చేందుకు బాటలు వేశారు. గత పాలనలో దగా పడ్డ మధ్య తరగతి ప్రజలు, అట్టడుగు ప్రజలు వారి జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా అన్ని వర్గాల జీవనాన్ని గుణాత్మకంగా మార్చే బృహత్తర లక్ష్య సాధన కోసం పేదప్రజల సంక్షేమానికి ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఎన్డీయే ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించింది. చదువుకునే ప్రతి విద్యార్థికి రూ. 15 వేల చొప్పున సాయం చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా దీనికోసం తల్లికి వందనం' పథకానికి రూ.6,487 కోట్లుబడ్జెట్ లో కేటాయించడం హర్షణీయం.

### రైతుల సంక్షేమానికి 43 వేల కోట్లు..

వ్యవసాయ ప్రధానమైన ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు కలిపి రూ.48,402 కోట్లు కేటాయించారు. ఇందులో ఉచిత విద్యుత్తు రూ.7.211 కోట్లు, జలవనరుల శాఖకు రూ. 16,705 కోట్లు ఖర్చు చెయ్యనున్నారు. వంశదార స్టేజ్- 2, వెలిగొండ, హంద్రీనీవా, గాలేరు-నగరి సుజల స్రవంతి, చింతలపూడి ఎత్తిపోతల పథకంకు, మహేంద్ర తనయ సాగునీటి ప్రాజెక్టులతో పాటు అనేక ఇతర ప్రాజెక్టులు నిర్మాణానికి నిధులు కేటాయించడం అభినందనీయం.

### రహదారులకు మహర్దశ!

గత ఐదేళ్లలో రాష్ట్రంలో రహదారులు ధ్వంసమయ్యాయి. గత ప్రభుత్వం కనీసం గుంటలు కూడా పూడ్చలేదు. ఈ బడ్జెట్‌లో రహదారుల పునర్నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చారు. ఇందుకోసం రూ.5.441 కోట్లు కేటాయించారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి రూ.1,098 కోట్ల పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.16,739 కోట్లు కేటాయించారు. పల్లెల్లో జలజీవన్ మిషన్ పనులకు ప్రాధాన్యం ఇచ్చారు. ఆసియా మౌలిక సౌకర్యాల అభివృద్ధి బ్యాంకు నిధులతో చేపట్టే ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులిచ్చి ఇళ్లలో జలజీవన్ మిషన్ పనులు ఊపందుకునేందుకు ఈ బడ్జెట్ వీలు కల్పించింది. పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహక బకాయిలు చెల్లించేందుకు ఈ బడ్జెట్‌లో రూ.2,270.70 కోట్లు నిధులు కేటాయించారు.. కొత్తగా పెట్టుబడులతో వచ్చే పారిశ్రామిక వేత్తలకు భూసేకరణ, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు మూలధన వ్యయం కింద నిధులు కేటాయించారు.2019లో రూ.3.6 లక్షల కోట్ల మేర ఉన్న రాష్ట్ర రుణభారం 2024 మార్చి నాటికి దాదాపు రూ.11లక్షల కోట్లకు చేరింది. వీటిని సరిదిద్దడానికి కొత్త ప్రభుత్వం దృఢసంకల్పంతో, సృజనాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలి. ఈ క్రమంలో ద్రవ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. ఎదురుగా కనిపిస్తున్న దారి కంటకప్రాయమైనదే. అయినా శక్తివంచన లేకుండా కష్టించి ప్రజల కలలను నిజం చేసేందుకు నూతన చైతన్యం నిండిన దార్శనికత వున్న నాయకుడు పాలకుడిగా వున్నారు. ఏపీ భవిత చాలా ఆశాజనకంగా కనబడుతోంది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని మరింత ఉన్నతమైన ఉత్సాహంతో భవిష్యత్తు కోసం దృఢ సంకల్పంతో ముందుకు నడస్తే ఆనందాంధ్రను ఆవిష్కరించవచ్చు.

# పాఠశాల విద్యార్థుల డ్రాపౌట్స్ సంఖ్య తగ్గించాలంటే..

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పాఠశాల విద్యపై బడ్జెట్లో నిధుల కేటాయింపు గతం కంటే పెరిగాయి. ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల నమోదు సంఖ్య గణనీయంగా పెరిగింది. మౌలిక సదుపాయాల కల్పనలో చెప్పుకోదగిన అభివృద్ధి కనిపించింది. స్టాఫ్ చొరవ, నిరంతర ప్రయత్నాల వల్ల పాఠశాల మానేయడం వంటి సమస్యలు కొంత మేరకు తగ్గుమొహం పట్టాయి. అయితే ముఖ్యంగా అణగారిన సమూహాలలో, ఎస్సీ, ఎస్టీ, బాలికలు, అంగవైకల్యమున్న విద్యార్థులలో ఈ డ్రాపౌట్స్ ప్రధాన సమస్యగా కొనసాగుతుంది. ఇందుకు ఇటీవల యూనిఫైడ్ డిస్ట్రిక్ ఇన్ఫర్మెషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ (యూడీఐఎస్ఈ) తెలంగాణ విద్యా విభాగం, విద్యా మంత్రిత్వ శాఖ నుండి లభించిన నివేదికలలో డేటాను ఉపయోగించి పరిష్కారాలు సూచించాను.



### బడి మానేయడానికి కారణాలు..

సామాజిక-ఆర్థిక అసమానతలు, దారి ద్ర్యం తెలంగాణ విద్య విభాగం 2023 నుండి వచ్చిన డేటా ప్రకారం రాష్ట్రంలో 29.4 శాతం మందికి ఆర్థిక సమస్యలే పాఠశాల మానేయడానికి ప్రధాన అవరోధంగా కనిపిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో బడి మానేయడం సుమారు 35 శాతానికి చేరుకుంది. ఎస్సీ, ఎస్టీ సమూహాలు ప్రత్యేకంగా ఈ సమస్యలతో ప్రభావితమవుతాయి. ఇక సాంస్కృతిక ప్రమాణాలు తెలంగాణ మహిళా కమిషన్ 2022 నివేదిక ప్రకారం, అణగారిన సమూహాలకు చెందిన అమ్మాయిలలో 14.8 శాతం మంది మధ్యంతరంగా పాఠశాల విద్య పూర్తి చేయకముందే బడి మానేస్తున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఎన్.ఎఫ్.హెచ్.ఎస్ డేటా ప్రకారం, అమ్మాయిలలో 30 శాతం మంది చిన్న వయసులో వివాహం, ఇంటి బాధ్యతలను కారణంగా మానేశారు. 12 శాతం మంది భద్రత, దూరాన్ని కారణంగా చూపించారు. ఇక 2022లో తెలంగాణ రాష్ట్ర విద్యా నివేదిక ప్రకారం, 42 శాతం గ్రామీణ పాఠశాలలు అమ్మాయిల పాఠశాలల్లో పనిచేసే శౌచాలయాలు కలిగి లేవని ఇందువల్ల 21.6 శాతం అమ్మాయిలు బడి మానేయడానికి కారణమవుతుందని తెలిపింది. అలాగే సుమారు 18 శాతం పాఠశాలల్లో అంగవైకల్యమున్న విద్యార్థుల కోసం పాఠశాలల్లో యాక్సెస్ ర్యాంపుల సదుపాయాలను కలిగి లేవని తద్వారా అంగవైకల్యమున్న విద్యార్థుల డ్రాపౌట్స్ 50 శాతం కంటే ఎక్కువయ్యాయని తెలిపింది.

### తగిన ప్రమాణాలు లేని కారణంగా..

ఇక నేర్చుకునే విద్యలో లోటుపాట్లు అకడమిక్ సవాళ్లు ఒక రకంగా డ్రాపౌట్స్‌కి కారణమవుతున్నాయని నివేదికలు తెలుపుతున్నాయి. జాతీయ సాధన సర్వే 2021 ప్రకారం, తెలంగాణలో 5వ తరగతి నుండి 8వ తరగతుల్లో ఉన్న విద్యార్థులలో 39 శాతం మంది విద్యార్థులు గ్రేడ్‌కి తగిన ప్రమాణాలు కలిగిన చదువు లభిం చటం లేదని ముఖ్యంగా గణితం నైపుణ్యాలను కలిగి ఉండటం లేదని తెలి పింది. కొవిడ్-19 తరువాత అకడమిక్‌గా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థుల మధ్య డ్రాపౌట్ సంఖ్య 16 శాతం పెరిగిందని, ఇక గ్రామీణ తెలంగాణలో యూనిసెఫ్ 2021 నివేదిక ప్రకారం, గ్రామీణ విద్యార్థుల్లో 27 శాతం మంది లాక్‌డౌన్ తరువాత పాఠశాలకు తిరిగి రాలేదని పరిమిత డిజిటల్ యాక్సెస్ ఈ సవాళ్లను మరింత పెంచిందని తెలపింది. ఇక బడి మానేసిన ఎస్సీ, ఎస్టీ పిల్లల్లో 41 శాతం మంది అనధికార కార్మిక లేదా తక్కువ వేతన ఉద్యోగాలలో పనిచేస్తున్న వారు ఉన్నారు. 9 శాతం మాత్రమే తదుపరి వృత్తి లేదా నైపుణ్య ఆధారిత శిక్షణను కొనసాగిస్తున్నారు.

### ప్రభుత్వ పథకాల కారణంగా..

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ స్కీమ్‌ల మూలంగా తెలంగాణలో బాల్య వివాహాల సంఖ్య తగ్గింది. డ్రాపౌట్ల రేట్లపై కూడా ప్రత్యక్ష ప్రభావాన్ని చూపించింది. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాల రేట్లను 12 శాతం తగ్గించడంలో సహాయపడింది. అయితే నిపుణులు దీన్ని అమ్మాయిలకు విద్యను కొనసాగించటానికి ప్రోత్సాహకంగా ఈ పథకాన్ని విస్తరించాల్సిందిగా సూచిస్తున్నారు. అలాగే తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ విస్తరణ తరువాత ఒక లక్షకు పైగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు లాభం చేకూరింది. అయితే ఇది ఇంకా ఎక్కువ మందికి అవకాశం కల్పించాల్సి ఉంది. ఇక పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల చర్యలకు చేపట్టిన 'మన ఊరు- మన బడి' పథకం ద్వారా 1200లలో మౌలిక సదుపాయాలు మెరుగుపడినప్పటికీ ఇంకా మారు మూల ప్రాంతాల్లో ప్రాథమిక సదుపాయాలు మెరుగుపడాలి.

### డ్రాపౌట్లను తగ్గించడానికి..

పాఠశాలల్లో డ్రాపౌట్లను తగ్గించేందుకు అణగారిన విద్యార్థులకు ఆర్థిక సహా యంగా ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లను పెంచి సకాలంలో విద్యార్థులకు అందిం చాలి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను విస్తరించాలి. సామాజిక చైతన్యంతో విద్యార్థుల సంఖ్య నమోదు, రిటెన్షన్ మెరుగుపడుతుంది. ముఖ్యం గా అమ్మాయిల కోసం, తల్లిదండ్రులు, స్థానిక నాయకులను చేర్చే కార్యక్రమాలు డ్రాపౌట్ రేట్లను సుమారు 15 శాతం వరకు తగ్గించగలవని స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చీ అండ్ ట్రైనింగ్ తెలిపింది. విద్యా కార్యక్రమా లు, బ్రిడ్జ్ కోర్సులు, అకడమిక్ లోటుల ను పరిష్కరించాలి. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు డిజిటల్ టెక్నాలజీకి యాక్సెస్‌ను మెరుగుపరచాలి. డ్రాపౌట్ సమస్య సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మౌలిక అంశాలతో ప్రభావితమై ఉంది. వీటిని పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, కమ్యూనిటీ సంస్థలు కుటుంబాలు ఉమ్మడి ప్రయత్నం చేయటం అవసరం. సమగ్ర విద్యపై దృష్టి పెట్టడం ద్వారా తెలంగాణలో డ్రాపౌట్ల రేట్లను తగ్గించడానికి వీలవుతుంది.

# కులగణన స్ఫూర్తి గ్రహించక కువిమర్శలు!



రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఎన్నో విప్లవాత్మక సామాజిక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నది. లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కులగణన జరగాలన్న డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో కూడా కులగణన చేపడతామన్న అంశాన్ని పొందుపరిచింది. కాంగ్రెస్ మేనిఫెస్టో 'పాంచ్ న్యాయ్'లో భాగంగా 'హిస్సేదార్ న్యాయ్'లో దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని, రిజర్వేషన్‌పై ఉన్న 50శాతం పరిమితిని తొలగిస్తామని రెండు కీలకమైన వాగ్దానాలను రాహుల్‌గాంధీ చేశారు. ఆయన ఆలోచనలకు రూపంగా తెలంగాణలో మహోన్నతమైన కులగణన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి నవంబర్ 6న శ్రీకారం చుట్టారు. వెనుకబడిన తరగతుల ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడానికి భూసాని వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో డెడికేషన్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోంది. ఇందుకుగాను రూ.150 కోట్లను కేటాయించగా, 80 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు సర్వేలో భాగస్వాములవుతూ, ప్రజల నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నారు. 1953లో కాకా కలేల్కర్ కమిషన్, 1978లో మండల్ కమిషన్, 2017లో జస్టిస్ రోహిణి కమిషన్‌లు కూడా సామాజిక ఆర్థిక అసమానతలు తెలుసుకోవడానికి కులగణన జరగాలని అభిప్రాయపడ్డాయి. తెలంగాణలో దాదాపు 154పైగా బీసీ కులాలు, ఉప కులాలు ఉన్నాయి. ఇప్పటికీ కనీస గుర్తింపుకు నోచుకోని కులాలు ఉన్నాయి. ఇవన్నీ సామాజికంగాను, ఆర్థికంగాను, అక్షరాస్యతలోను వెనుకబడి ఉన్నాయి. రాజకీయపరంగా, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందక, సరైన గుర్తింపు లేక దుర్భర జీవనాన్ని కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కులగణనతో అలాంటి వారి జీవన విధానం మారనున్నది. ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి పలుకుతూ ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంలోనూ, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అర్హులకు అందేట్టు చేయడంలోనూ ఈ కుల గణన సర్వే ఎంతో కీలకం కానున్నది. గతంలో కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తొలినాళ్ళలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టారు. కానీ ఆ గణాంకాలను స్వార్థపూరిత కుల రాజకీయాలకు వాడుకున్నారు తప్పితే రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు. ప్రతిపక్ష పార్టీలు సదరు గణాంకాలు రాష్ట్ర ప్రజలకు తెలియపరచాలని ఎంత మొత్తుకున్నా ఏనాడూ వెల్లడించలేదు. కేవలం కులాలను ఓటు బ్యాంకుగా మార్చుకున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల ఆర్థిక జీవన విధానం మారాలి. దామాషా ప్రకారం ఎవరికి దక్కాల్సిన వాటా వారికి దక్కాలి. అందుకు ఈ కులగణన గణాంకాలు ఉపయోగపడతాయి. కులగణనపై విపక్షాలు బురదజల్లే ప్రయత్నాలు ఇప్పటికే మొదలుపెట్టాయి. అసంబద్ధమైన ప్రశ్నలకు ఎక్కుపెడుతున్నాయి. పైపైన కులగణనకు తాము అనుకూలం అంటూనే ప్రజల మదిలో అనుమానాలను రేకెత్తించే విధంగా గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. ప్రభుత్వం సోషియో ఎకానమీ ప్రకారం సర్వే చేస్తోంది. గతంలో బిహార్ రాష్ట్రంలో కులగణన గణాంకాల ఆధారంగా 34 శాతం మంది ప్రజల రోజువారీ ఆదాయం 200 రూపాయలని తేలింది. అంటే నెలకు రూ. 6వేలు సంపాదిస్తున్నారు. అక్కడ జనాభా ప్రకారం బీసీల రిజర్వేషన్ 33 శాతం నుంచి 42 శాతానికి పెంచారు. ఎస్సీల రిజర్వేషన్ 17 శాతం నుంచి 23 వరకు పెంచారు. అలాగే ఇక్కడ కూడా ప్రభుత్వం ప్రజల ఆర్థిక స్థితిగతులను తెలుసుకునేందుకు వివరాలు సేకరిస్తున్నదే తప్ప గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలా వివరాలు దాచి పబ్బం గడుపుకోవడానికి కాదు. బీసీలు రాజకీయంగా వెనుకబడి ఉన్నారన్నది వాస్తవం. రానున్న స్థానిక ఎన్నికల్లో దామాషా ప్రకారం వారు రాజకీయ అవకాశాలను అందుకుంటారు. 2018లో పార్లమెంట్ సాక్షిగా రక్షణ శాఖ మంత్రి రాజనాథ్‌సింగ్ జనాభా గణనలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కులగణన చేపడతామని చెప్పారు. కానీ ఓబీసీ కుల గణన చేపట్టబోమని స్పష్టం చేసారు. దీన్ని బట్టి చూస్తే బీజేపీ స్టాండ్ ఏమిటన్నది అర్థం అవుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీసీ వర్గానికి చెందిన వారైనప్పటికీ సర్వేకు విముఖత వ్యక్తం చేయడం గమనార్హం. లౌకిక దేశంలో మతాల ప్రాతిపదికన ఓట్లు దండుకోవడానికి రాజకీయాలు చేయడమే బీజేపీకి ప్రధాన ఎజెండాగా మారింది. ఆడలేక మద్దెల దరువు అన్నట్టు- దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని రాహుల్‌గాంధీ కోరితే- బీజేపీవారు అసలు రాహుల్‌గాంధీ కులం ఏమిటీ అని వ్యంగ్య విమర్శలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఆర్థిక అసమానతలకు ప్రధాన కారణం కులమే. రాష్ట్రంలో జరుగుతున్న కులగణన ప్రక్రియ ద్వారా ప్రజల అభివృద్ధి, సామాజిక సమానత్వం, ఆర్థిక స్వావలంబన అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుంది. ఈ ప్రక్రియకు అన్ని ప్రతిపక్ష పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com